స్థాపితము 1926 రిజిష్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

101483

సంపాదకుడు: ఎన్. నరోత్తమ రెడ్డి ఎమ్. ఏ.

సంపుటి: 14 సంచిక: 204 :: హైదరాబాద్, శనివారము 5 - 8 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

ఉదకమండలంలో సినిమాపరికరాలకర్మాగారం

మచిలీపట్నం, ఆగస్టు 4; దాదాపు ఆరు కోట్ల పెట్టుబడితో ఉదకమండలంలో సినిమాపరికరాల కర్మాగారం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు కేంద్ర వర్క్స్ శాఖ మంత్రి డా॥ వి. గోపాలరెడ్డి యిక్కడ తెలిపారు. నేడాయన ఆంధ్ర జాతీయ కళాశాల నిర్వహిస్తున్న పారిశ్రామిక పాఠశాలలో ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుకు ప్రారంభోత్సవం జరిపారు. 8 సంవత్సరాల క్రితం 8వేల కోట్లు ఉన్న భారత జాతీయాదాయం ఇప్పుడు 11 వేల కోట్లకు పెరిగిందని కూడా ఆయన ప్రకటించారు.

విదిశానగరంలో కాల్పులు: కర్ఫ్యూ విధింపు

భోపాల్, ఆగస్టు 4: రెండు భిన్నవర్గాలకు చెందిన ఉద్రిక్త జన సమూహాలు తలపడి కొట్లాటలకు దిగనుండగా పోలీసులు యీ సాయింత్రం వారిని చెదరగొట్టడానికి విదిశానగరంలో రెండు రౌండ్లు కాల్పులు జరిపారని తెలుస్తున్నది. కాల్పులవల్ల ఎవరూ మరణించలేదు. రేపు ఉదయం వరకు విదిశానగరంలో కర్ఫ్యూ విధించారు. పోలీసు బలగం అక్కడికి పంపబడుతున్నది.

శీల స్వయంవ్యక్తిత్వ సాధనకు తోడ్పడే ఆధునిక విద్యాసంస్థ

మహిళా సాంకేతిక విద్యాభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకత్వం

నగరంలో బాలికల తొలి పాలిటెక్నిక్‌కు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

(మా విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 4

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన సంఘాధ్వర్యమున నిర్వహింపబడు బాలికల పాలిటెక్నిక్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేటి సాయంత్రం యిచట ప్రదర్శన మైదానంలో ప్రారంభోత్సవం జరిపారు. అన్ని రంగాల్లో వలె బాలికల సాంకేతిక విద్యాభ్యున్నతికి కూడా ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకమైనందున ఇది గర్వకారణమని మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తమ అధ్యక్ష ప్రసంగంలో ప్రస్తావించారు.

ప్రదర్శన సంఘము ప్రదర్శన సందర్భమున గడించు లాభాలతో పాలిటెక్నిక్‌ను నిర్వహించుటకు సంకల్పించినందుకు ముఖ్యమంత్రి అభినందించారు. బాలికలు యేవిషయంలోనూ బాలురకు తీసి పోరు. అంతేకాదు వారికన్నా మెరుగేనని ముఖ్యమంత్రి యీ సందర్భమున అభిప్రాయపడ్డారు.

పాలిటెక్నిక్ భవన నిర్మాణానికి 4 ఎకరాలనేలను ప్రదర్శన మైదానం ప్రక్కనే కేటాయించాలని ప్రదర్శన సంఘాధ్యక్షులు, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరుటను ప్రస్తావించి ప్రభుత్వము ఆంధ్ర మహిళా సభకు 4ఎకరాలు, హిందీమహావిద్యాలయంకు 8 ఎకరాల నేల నిచ్చినపుడుబాలికల పాలిటెక్నిక్‌కు యివ్వదని సందేహించాల్సిన అవసరంలేదని ముఖ్య మంత్రి అన్నారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి ఉన్నప్పిస్తూ బాలికలపాలిటెక్నిక్ ప్రారంభింపబడుటచే నేడు ఒకగొప్ప శుభదినమని, పందిళ్ళపై లతలు ఆధారపడి జీవితం గడిపినట్లు మహిళలు భర్తలపై ఆధారపడి బ్రతుకుటకు స్వస్తిచెప్పి తమ జీవితాన్ని తామే పోషించుకొనునట్టి శక్తిని సంపాదించుకోవాలని, పాలిటెక్నిక్ వంటిసంస్థలు స్త్రీలకు స్వసామర్థ్యమును కల్పిస్తాయనుటలో సందేహంలేదని, ప్రస్తుతం పాలిటెక్నిక్ క్రొత్తగా ప్రారంభిందనందున బాలికలధికసంఖ్యలో చేరకపోయినా ముందు ముందు మిక్కిలి పోత్సాహకారిగా నుండగలదని అభిప్రాయపడ్డారు.

ఆంధ్రులు అన్ని రంగాలలో మార్గదర్శకులే. స్వాతంత్ర్య సమరము, భాషా వారీ రాష్ట్రాల స్థాపన, స్త్రీ విద్య, విధవా వివాహం, పరిపాలనా వికేంద్రీకరణ తదితర విప్లవాత్మక సాంఘిక పుద్యమాల నారంభించి కార్యశూరు లనిపించుకొన్న ఆంధ్రులే దేశములో మొట్టమొదట బాలికల పాలిటెక్నిక్‌ను ప్రారంభించుట గర్వించదగిన విషయమని సభకధ్యక్షత వహించిన పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు చెప్పారు. ప్రజాస్వామిక దేశములో ప్రజాసంస్థలకు పోత్సాహము తప్పనిసరిగా ఉంటుంది. అలాంటప్పుడు ప్రజాసంస్థ యైనట్టి బాలికల పాలిటెక్నిక్‌కు ప్రభుత్వము సహాయం లభించదనుకొనుట పొరపాటని ఆయన తెలిపారు.

పారిశ్రామిక ప్రదర్శన సంఘాధ్యక్షులు, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అంతకు ముందు స్వాగతము చెబుతూ ప్రతి సంవత్సరము ప్రదర్శన సంఘ సభ్యుల కృషి వలన ప్రదర్శన 40 రోజుల పాటు విజయవంతముగా నిర్వహింపబడుచున్నదని, లక్షలాది ప్రజలు దర్శించు యీ ప్రదర్శన వల్ల కొన్ని లక్షల ఆదాయము ప్రదర్శన సంఘానికి వస్తున్నదని, యిట్టి ఆదాయాన్ని విద్యావిషయక రంగాల్లో వినియోగించదలచి యింతవరకు న్యూసైన్స్ కళాశాల స్థాపించబడిందని యిపుడు బాలికల పాలిటెక్నిక్ కూడ ప్రారంభించ బడుచున్నదని, హైదరాబాదు బాలికలపాలిటెక్నిక్ దేశములో ప్రప్రథమ బాలికలపాలిటెక్నిక్ అని తెలిపారు

సాంకేతిక విద్య స్త్రీలకు కూడ అవసరమే అందుకు అందరూ తగు ప్రోత్సాహమివ్వాల్సిన అవసరముందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. పాలిటెక్నిక్‌కయి నూతన భవనాన్ని నిర్మించు సంకల్పముందని, అందుకయి అవసరమగు 4 ఎకరాల స్థలాన్ని ప్రదర్శన మైదానము ప్రక్కనే కేటాయించాలని ముఖ్యమంత్రిని, పబ్లిక్ వర్క్సు మంత్రిని ఆయన కోరారు. పాలిటెక్నిక్ నిర్వహణ సంఘ కార్యదర్శి శ్రీ ఎమ్. నరసింగరావు నివేదికను చదివారు. నిర్వాహక సంఘాధ్యక్షులు శ్రీ ఎల్. ఎన్. గుప్త ధన్యవాదాలర్పించారు.

(బాలికల తొలి పాలిటెక్నిక్‌కు చెందిన మరికొన్ని వివరాలు 2 వ పేజీలో - సం)

ప్రధాని సహాయనిధికి రోటరీక్లబ్ విరాళం

నిజామాబాద్, ఆగస్టు 4

నిజామాబాద్ రోటరీక్లబ్ సభ్యులు పట్టణంలో కొట్టు కొట్టుతిరిగి చందా ప్రోగుచేసి 14 వందల రూపాయలు ప్రధానమంత్రి సహాయనిధికి పంపాలని నిశ్చయించారు. (మా.వి)

రాష్ట్ర చేనేత సహకార సంస్థ వ్యవహారాలు

దర్యాప్తుచేయించాలని ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పణ

హైదరాబాదు, ఆగస్టు 4

ఆంధ్రచేనేత కార్మిక సహకార సంస్థకు సంబంధించిన వివిధ వ్యవహారాలను పరిశీలించుటకు ఒక న్యాయాధికారిని వెంటనే నియమించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు చేనేత కార్మిక సహకార సంఘ సిబ్బంది సంఘంతరపున ముగ్గురు సభ్యులతో కూడిన ఒక రాయబారవర్గం మెమొరాండాన్ని నిన్న అందచేసింది.

ఈ రాయబార వర్గంలో శ్రీయుతులు మంతెన వెంకట్రాజు, వి. జగన్నాథరావు, కె. ఎల్. ఎన్. శర్మ కలరు.

పాకిస్తాన్‌కు యుగోస్లావ్ చక్కెర

రావల్పిండి, ఆగస్టు 4

యుగోస్లావియానుండి 25 వేల టన్నులు, పశ్చిమ జర్మనీ నుండి 25 వేల టన్నుల పంచదారను పాకిస్తాన్ దిగుమతి చేసుకుంటున్నదని పాక్ ఆహారమంత్రి లెఫ్టినెంట్ జనరల్ షేక్ నేడు తెలిపారు.

బెర్లిన్‌పై చర్చలు రష్యా సంసిద్ధత

పాశ్చాత్య రాజ్యాలకు జవాబుపత్రం: కమ్యూనిసు దేశాలపై అమెరికా వ్యాపార ఆంక్ష విధించడట

మాస్కో, ఆగస్టు 4

జర్మనీతో అంగీకృత శాంతి సంధిచేసుకోడానికి పాశ్చాత్య రాజ్యాలు పూనుకోవాలని రష్యా నేడు మరోసారి కోరింది. బెర్లిన్ సమస్యపై జులై 17 న పాశ్చాత్య రాజ్యాలు పంపిన పత్రాలకు నేడు రష్యా జవాబు పత్రాలు అందజేసింది.

మాస్కోలోని బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాల రాయబారులకు నిన్న యీ పత్రాలను రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రిగ్రోమికో అందజేశారు.

జర్మనీతో శాంతిసంధి ఏర్పాటునకై తాను చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా తాను పంపిన పత్రంలో అమెరికాకు తెలిసింది. కాని అలాంటి చర్చలకు అమెరికాసుముఖంగా ఉంటుందా ఉండదాఅనే అనుమానానికి అమెరికా పత్రం తావిస్తున్నట్లు రష్యా పేర్కొన్నది. జర్మనీతో బెర్లిన్ సమస్య శాంతియుత పరిష్కారాన్ని కాలనిర్ణయంలేకుండా వాయిదా వేయడానికే అమెరికా కృత నిశ్చయమై ఉన్నట్లు అమెరికా పత్రంవల్ల అర్థమౌతున్నదని రష్యా తన జాబు పత్రంలో అన్నది.

బెర్లిన్ సమస్యపై రష్యా తెస్తున్న ఒత్తిడికి ప్రతిచర్యగా కమ్యూనిస్టు దేశాలతో వ్యాపారానికి అమెరికా స్వస్తి చెబుతుందన్న వదంతిని నేడు అమెరికా ప్రభుత్వం ఖండించింది.

కమ్యూనిస్టు దేశాలతో వ్యాపార సంబంధాల్ని త్రెంచివేసుకోడంవల్ల ప్రపంచశాంతికి దోహదం ఏర్పడుతుందని ప్రస్తుతం అమెరికా తల పోయడం లేదని నేడు అమెరికా స్టేటు శాఖ ప్రకటించింది.

ఒకవేళ బెర్లిన్ సమస్య తీవ్ర రూపం దాల్చి విపమిస్తేమాత్రం అమెరికా వ్యాపార ఆంక్షల్ని ప్రవేశపెట్టవచ్చునన్న ఒక సూచన ప్రాయ పెచ్చరిక కూడా యీ ప్రకటనలో ఉన్నట్లు పరిశీలకులంటున్నారు.

నేడే చూడండి!

సినీ యాక్టర్ల కాంబినేషన్‌తో బ్రహ్మాండమైన నాటక ప్రదర్శనం

గాంధీభవన్‌లో 5-8-61 శనివారం రాత్రి 10 గంటలకు

చింతామణి (తెలుగు నాటకం)

నటవర్గం:- మాధవపెద్ది సత్యం (సినీ ప్లేబ్యాక్ గాయకుడు), చదలవాడ కుటుంబరావు (సినీ హాస్యనటుడు), నల్లరామమూర్తి (సినీ హాస్యనటుడు).

రేట్లు: 10, 5, 3, 2.

5-8-61 ఉదయం 8 గంటలనుంచి హాల్ వద్ద టిక్కెట్లు అమ్మబడును.



యోజనా భవన్‌లో ఆగస్టు 8 న భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తృతీయ పంచవర్ష ప్రణాళిక డాక్యుమెంటు మీద సంతకం చేశారు.

తక్కువజీతం పుచ్చుకునే కేంద్ర సిబ్బందికి పింఛను, సెలవు, వైద్యసౌకర్యాలు

9 లక్షల మందికి లాభం చూపుతూ ప్రభుత్వ ఉత్తర్వులు

న్యూఢిల్లీ ఆగస్టు 4

కేంద్ర ప్రభుత్వంలో నాల్గవ తరగతి ఉద్యోగులకు, ఇతర తరగతుల ఉద్యోగులకు వర్తించే రేట్ల ప్రకారమే పింఛను, గ్రాట్యుయిటీ సౌకర్యాలు కల్పించాలని ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

వారు పింఛను పొందేందుకు కనీసము 20 సంవత్సరాల సర్వీసు ఉండాలని పూర్వపు నిబంధన ఇతర తరగతుల కేంద్ర ప్రభుత్వోద్యోగుల వలెనే వారికి కూడా ఇప్పుడు ఆ కనీస సర్వీసు పరిమితి 10 సంవత్సరాలకు తగ్గించారు.

ఉద్యోగ విరమణానంతరము వారికిచ్చే గ్రాట్యుయిటీ రేటును కూడా ఇతర తరగతుల కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వర్తించే రేటుకు సమంగా పెంచారు, మూడవ తరగతి, నాల్గవ తరగతి ప్రభుత్వోద్యోగుల సెలవు నిబంధనలలో ఇదివరకు ఉన్న వ్యత్యాసాలను తొలగించారు.

అందరు ప్రభుత్వోద్యోగులకు సమముగా ఉండేటట్లుగా వైద్య సౌకర్యాలకు సంబంధించిన నిబంధనలను సవరించారు. నాలుగవ తరగతి ప్రభుత్వోద్యోగుల కుటుంబాలకు కూడా ఇకపైన వైద్యులను వారి సొంత చికిత్సాలయములోనే కలుసుకొని తగు వైద్య సౌకర్యము పొందవచ్చును. వైద్య చికిత్సకు వైద్య నిపుణులతో సంప్రదించవచ్చును. 4 వ తరగతి ఉద్యోగులు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతి మూడేండ్ల కొకసారి కంటి పరీక్ష చేయించుకోనవచ్చును.

ఈ సౌకర్యాలవల్ల దాదాపు 9 లక్షల మంది 4వ తరగతి ఉద్యోగులకు లాభం కలుగుతుంది.

దసరా, దివాళీ, ఈద్ లవంటిపండుగల సందర్భంలో నెలకు 300 రూపాయల జీతంకుమించని రెండవ తరగతి, మూడవ తరగతి, నాల్గవ తరగతి ఉద్యోగులకు 75 రూపాయల అడ్వాన్సు మంజూరు చేస్తారు. ఈ మొత్తంతిరిగి నాలుగు నెలసరి సమాన వాయిదాలలో రాబట్టుకుంటారు.

ప్రభుత్వోద్యోగి కొలువులో వుండి మరణించిన సందర్భంలో ఆయన కుటుంబం తమ శాశ్వత నివాస స్థలానికి వెళ్ళడానికి అయ్యే ఖర్చులు ముందు భరించి తర్వాత ప్రభుత్వం నుంచి పొందవచ్చును. వారి సామాను చేరవేయడానికయ్యే ఖర్చు ప్రభుత్వం కొన్ని పరిమితులకులోబడి భరిస్తుంది.

ఇంతకుముందు ప్రభుత్వోద్యోగి 25 ఏళ్ళ క్వాలిఫైయింగు సర్వీసు కలిగి వుండి, ఉద్యోగంచేస్తూ మరణిస్తే ఆయన కుటుంబానికి నెలకు 30రూపాయలకు తగ్గకుండానూ 150రూపాయలకు మించకుండానూ కుటుంబపెన్షను యిస్తారు. ఇప్పుడు ఆ సర్వీసు పరిమితి 25నుంచి 20 ఏళ్ళకు తగ్గించబడింది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో పది సంవత్సరాలకు తక్కువ కాకుండా అర్హతకల సర్వీసు వుండి మరణించే సందర్భంలో కుటుంబ పెన్షను సౌకర్యము విషయం పరిశీలించ బడుతుంది.

జనరల్ ప్రావిడెంటు నిధికి ఇంతకుముందు చందా చెల్లించని ఉద్యోగులు రూపాయికి 6 నయాపైసలు విధిగా చెల్లించాలని వేతన నిర్ణాయక సంఘం చేసిన సిఫార్సును ప్రభుత్వం ఆమోదించింది.

ఖస్తర్ వ్యవహారాలపై న్యాయవిచారణ

ప్రధానికి మాజీమహారాజ్ అభ్యర్థన

కలకత్తా, ఆగస్టు 4

తన పదవీచ్యుతికిదారితీసినఖస్తర్ వ్యవహారాలను గురించి న్యాయవిచారణ జరిపించాల్సిందిగా కోరుతూ తాను ప్రధాని శ్రీ నెహ్రూకు తంతి పంపినట్లు ఖస్తర్ మాజీ మహారాజా శ్రీ ప్రవీణ చంద్రభంజ్‌దేవ్ నేడిక్కడ తెలిపారు

పదవీ భ్రష్టత తనకు కల్పించడం అక్రమమనీ యీ విషయాన్ని కోర్టుకు నివేదించవచ్చుననీ తేదా వచ్చే జనరల్ ఎన్నికల్లో యిదొక సమస్యగా తాను ప్రజలముందుంచవచ్చుననీ శ్రీ భంజ్‌దేవు అన్నారు.

నిన్న ఇక్కడికి వచ్చిన శ్రీ భంజ్‌దేవ్ రేపు ఖస్తర్ వెళ్తున్నారు.

భాష పేరుతో విచ్ఛిన్నకర ధోరణి తలెత్తరాదని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

నాగపూర్, ఆగస్టు 4

దేశములో ఐకమత్య సాధనకు భాష ఉపకరణము కావాలి గాని భాషపేరుతో విచ్ఛిన్నకర స్థితి ఏర్పడరాదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సభలో అన్నారు.

ప్రత్యేక విదర్భ రాష్ట్ర వాంఛ నాయన నిరసించారు. మరాఠీ మాట్లాడే వారంతా ఒక్క సమగ్ర రాష్ట్రములో ఉండడము ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భముగా ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించి విశాలాంధ్ర స్థాపనలోని సౌకర్యాన్ని గుర్తించిన తెలంగాణ ప్రజలీనాడు ఆంధ్రప్రజలతో మైత్రి నెరపుతున్నారని వారిని అభినందించారు.

ప్రజల భాషలో పరిపాలన సాగించాలన్న ఉద్దేశముతో భాషారాష్ట్రాల ఏర్పాటు జరిగిందనీ అదే ప్రమాదకారి అయినట్లయితే భాషా రాష్ట్రాల ఉద్దేశాన్ని విరమించుకోవలసి రాగలదని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం సభ్యునిగా శ్రీ భూతలింగం నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఖర్చు శాఖ కార్యదర్శి శ్రీ యస్. భూతలింగం విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం సభ్యులుగా శ్రీ ఎన్. ఎన్. వాంఛూ స్థానంలో భారత ప్రభుత్వం నియమించింది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

కాన్సిడెన్షియల్ ఫైళ్లు: భద్రాచలం వంతెన: టీచర్ల పెన్షన్

హైదరాబాదు, ఆగస్టు 4

వ్యక్తిగతంగా ప్రభుత్వోద్యోగుల శ్రేయస్సు, పరిపాలనాయంత్రాంగపు కట్టుబాటుల దృష్ట్యా ఎన్.జి.ఓ లకు ఉండే కాన్ఫిడెన్షియల్ ఫైళ్ళను తొలగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని నేడు అసెంబ్లీలో ముఖ్య మంత్రి తెలిపారు.

నేడు ప్రశ్నోత్తర సమయంలో పై సమాచారాన్ని ఆయన అందజేశారు. పరిపాలనాసంస్కరణల సంఘం నివేదిక మంత్రిమండలి ఉపసంఘం పరిశీలనలో ఉందని కూడా ఆయన అన్నారు.

జామ ప్రాంతాల సహాయతా కృషి

1960-61లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో గల జామప్రాంతాలకు సహాయతా కృషి క్రింద రు. 9850785 లు కేటాయించబడ్డాయనీ మంచినీటిబావుల లోతు ఎక్కువ చేసే నిమిత్తం రు. 865000, మైనర్ ఇరిగేషన్ పనులకు రు.8000000, కేంద్రం గ్రాంటు నుండి బావులత్రవ్వకానికిరు.1[illegible]000000 ఇవ్వబడ్డాయనీ స్థానిక సంస్థల మంత్రి శ్రీ మందుముల నరసింగరావు ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు.

పోలీసు క్వార్టర్ల నిర్మాణం

పోలీసు క్వార్టర్ల నిర్మాణానికై పి.డబ్ల్యు.డి.లో ప్రత్యేక విభాగం ఏర్పరచాలని కేంద్రం సూచించిందనీ హైదరాబాద్, కాకినాడ, కర్నూలుల్లో పోలీసుక్వార్టర్ల నిర్మాణానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక డివిజన్ ఏర్పరచి ఉన్నందున వేరేజవాబు పంపలేదని పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి చెప్పారు.

గజపతినగరం, భద్రాచలంవంతెనలు

భద్రాచలంవద్ద గోదావరిపై వంతెన నిర్మాణం 1962 ఆగస్టునాటికి పూర్తికావాలని తలంచబడుతున్నదని మరో ప్రశ్నకు శ్రీ అల్లూరి జవాబిచ్చారు. గజపతినగరం వద్ద చంపావతిపై వంతెన కొరకు 2 న్నర లక్షల ఖర్చు అంచనా, ప్లానులు కేంద్రానికి పంపామనీ ఇంకా మంజూరీ లభించలేదనీ ఆయన వివరించారు.

మరో ప్రశ్నకు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రావిడెంట్ ఫండు రేటు పెంచే ఉద్దేశంలేదని తెలిపారు.

పోలియోవ్యాధి

ప్రస్తుతం రాష్ట్రంలో పోలియో వ్యాధి లేనేలేదని విజయవాడ మున్సిపాల్టీ క్రింది ప్రాంతంలో ప్రజలకు ఉచిత వరభాగాలై ఓరల్ పోలియో వాక్సీను కేంద్రాలు 20 వరకూ తెరవబడ్డాయనీ ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ప్రయివేటు టీచర్లకు పెన్షన్

ప్రభుత్వేతర పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లకు పింఛను ఇచ్చేందుకు 1960-61లో కేంద్రాన్ని ఆర్థిక సహాయముకోరలేదనీ కాని యీవత్సరం మూడో ప్రణాళికలో చేర్చబడిందనీ 1961 ఏప్రిల్ 1 నిమ్మట చేర్చుకోబడిన టీచర్లకు పథకం వర్తిస్తుందనీ ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఒక ప్రశ్నకు జవాబుగా తెప్పారు.

ఒకటి రెండు వారాల్లో లావోస్ పరిష్కారం

ప్రిన్స్ సౌవన్న ఫౌమా ఆశాభావం

ఫాంఫే, ఆగస్టు 4

అంతా సక్రమముగా జరిగిపోయినట్లయితే లావోస్ సమస్య ఒకటి రెండు వారాల్లో పరిష్కారానికి చేరుతుందని తటస్థ వాద నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫౌమా నేడన్నాడు.

ప్రస్తుత లావోస్ దక్షిణ పక్ష ప్రధాని ప్రిన్స్ బోన్‌ఓం తో ఫాంఫే (కాంబోడియా రాజధాని)లో తాను జరుపుతున్న చర్చల పట్ల ప్రిన్స్ సౌవన్న ఫౌమా నేడు ఆశావాద దృక్పథము వెల్లడించాడు.

సౌవన్న ఫౌమా ధోరణిలో చాలా మార్పు కనిపించింది. గతరాత్రి ఆతడు తమ చర్చలు విఫలమౌతున్నట్లు ప్రకటించి ఉన్నాడు.

తాను ప్రధానిగా లావోస్ ప్రభుత్వము ఏర్పడాలన్నది నిర్వివాదాంశమైందనీ తను సోమ, మంగళ వారాల్లో జియాంగ్ ఖువాంగ్‌కు వెళ్ళి కమ్యూనిస్టు పాథెటు లావో నాయకుడు ప్రిన్స్ సౌవన్న వాంగ్‌తో సంప్రదిస్తాననీ నేడు సౌవన్న ఫౌమా తెలిపాడు.

మీ ప్రయాణపు చిక్కులన్నిటినీ పరిష్కరించగలదు.

నిపుణులు, అనుభవజ్ఞులైన సిబ్బందిచే గొప్ప వ్యత్యాసముతో మీ సమస్యలు పరిష్కరింపబడును..... ఇ. టి. పి. వ్యక్తిగత శ్రద్ధచూపుతూ ప్రపంచ వ్యాప్త ప్రయాణసర్వీసును నిర్వహించడమే కాదు, యీ దిగువ అంశాల్లో మీకు సహాయపడుతుంది:

* వ్యాపారసంబంధమైన పర్యటనలు, విదేశాల్లో విద్యాభ్యాసం, యాత్రలు సాంస్కృతిక వినోద పర్యటనలను ఆరోగ్య కేంద్రాలకు పర్యటనలను కుదుర్చుకొనుట.
* మీ పాస్‌పోర్టులు, విసాలు, అవసరమైన ఇతర డాక్యుమెంట్లు ట్రావెలర్స్ చెక్కులపట్ల తగుఏర్పాట్లు చేయుట.
* మీకోసం విమానాల్లో నౌకల్లో, రైళ్ళల్లో, ఆయానగరాల్లోని హోటళ్లలో రిజర్వేషన్.
* దర్శనీయకేంద్రాల పర్యటనల గైడ్స్, అద్దెకారులు, ఇతర ప్రయాణసౌకర్యములు సమకూర్చుట.
* విద్యార్థులకు ఉచిత సమాచారం, వ్యాపారస్థులకు కావలసిన వివరాలు, ఆరోగ్య కేంద్రాలు, మతసాంస్కృతిక కేంద్రాలకు సంబంధించిన సమాచారమంతా ఉచితంగా అందజేయుట.

పూర్తి ప్రయాణసర్వీసులకై సంప్రదించండి..... ఫోన్: 2887

ఈస్టర్న్ ట్రావెల్ ప్రొమోటర్స్

అందుబాటైన కీలకస్థానమునకలదు, 4 & 5 గ్రిన్ గేట్స్, సెక్రటేరియట్ రోడ్, హైదరాబాద్-22.

స్వాతంత్ర్య దినోత్సవ సంరంభం

దీపాలంకరణ బహుమతులు

హైద్రాబాద్, ఆగస్టు 4

పధ్నాలుగవ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రమంతటా ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాలు జరుగుతాయి. రాజధాని నగరములో ఉదయము 9 గంటలకు నికింద్రాబాదు పరేడు మైదానములో సైనికులు, రాష్ట్రపోలీసులు, ఎన్. సి. సి. దళాలు పరేడు జరుగుతుంది. రాష్ట్రముఖ్యమంత్రి గౌరవవందనము స్వీకరించి తరువాత ప్రసంగిస్తారు సాయంత్రము 5 గంటలనుంచి 6-45 గంటలవరకు పోలీసు స్టేడియములో గవర్నరు, ముఖ్యమంత్రి జట్టులమధ్య ఫుట్ బాల్ మ్యాచి జరుగుతుంది. దానికి గవర్నరు అధ్యక్షత వహిస్తారు. ఆట తరువాత స్టేడియములో బాణసంచా కాలుస్తారు హైదరాబాదులోనికొన్ని ప్రభుత్వ భవనాలకు దీపాలంకరణ చేస్తారు. ప్రజలు తమ భవనాలను దీపాలతో చక్కగా అలంకరించి యీ పర్వదినాన్ని నేత్రోత్సాహముగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేయబడింది. అత్యంత సుందరముగా దీపాలంకరణ చేయబడిన రెండు ప్రైవేటు భవనాలకు తెరి రు. 150 ల చొప్పున బహుమతి ఇవ్వడానికి ప్రభుత్వము నిశ్చయించింది. ఈ రెంటిలో ఒకభవనాన్ని హైదరాబాదునుంచీ మరొకదాన్ని నికింద్రాబాదునుంచీ ఎన్నుకుంటారు. రాత్రి 7-30 గంటల తరువాత చార్ మీనార్, కరబలామైదాన్, నికిందరాబాదు పెరేడుమైదానము తిరుమలగిరి ప్రాంతాలలో బాణసంచా కాలుస్తారు.

జిల్లాల్లో కార్యక్రమాలు

జిల్లా ముఖ్యపట్టణాలలో జిల్లాకలెక్టరు, జాతీయపతాకము ఎగురవేసిన తరువాత పోలీసు దళాలు నమస్కరించే గౌరవవందనము స్వీకరిస్తారు. అంతకు ముందు పాఠశాలల్లో, వ్యాపార సంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయగీతాలు పాడుతారు. విద్యార్థులు, ప్రజలు ఊరేగింపుతో పతాకావిష్కరణ స్థలానికి చేరుకుంటారు. సాయంత్రము అటలపోటీలు బాణసంచా ప్రదర్శనలు జరుగుతాయి. రాత్రి ప్రభుత్వ కార్యాలయాలకు దీపాలంకరణ చేస్తారు. ఇతర పట్టణాలలో, గ్రామాలలో కళాశాల లేదా పాఠశాల విద్యార్థులు జాతీయ గీతాలాపనచేస్తూ ఊరేగింపుగా వెళ్ళి పంచాయతీ ఆఫీసు లేక పాఠశాలవద్ద సమావేశమవుతారు. అక్కడ పంచాయతీ అధ్యక్షుడు లేదా విద్యాసంస్థ అధిపతి జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రసంగిస్తారు. ఆరోజు ప్రభుత్వ కార్యాలయాలన్నిటిపై జాతీయపతాకాలు ఎగురవేయబడతాయి. స్వాతంత్ర్య దినోత్సవమునాడు జాతీయపతాకాన్ని వాడుటపై నిర్బంధాలు ఏమీ ఉండవు.

ఢిల్లీ రాజ్యసభ సభ్యులు శ్రీ దేవులపల్లి రామానుజరావు బి ఏ., యల్. యల్. బి. మరియు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య ఎకాడమీప్రధానకార్యదర్శి, తిలక్ రోడ్ (బొగ్గుల కుంట), హైద్రాబాద్ నుండి ఇట్లు తెల్పుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్ నాకు ప్రత్యేక కంటి డాక్టరు. నా వయస్సు 20సం॥ ఉండెను. అనగా 24 సంవత్సరములనుండి నా నేత్రములు డాక్టర్ లుఖ్మాన్‌గారి వల్ల భద్రముగా ఉన్నవి. వారికి నా కృతజ్ఞతలు. నేను నిజాంకాలేజీ విద్యార్థి దశ నుండి గత 20 సంవత్సరములలో 4, 5 మారులు నేత్ర పరీక్ష చేయించి కంటి అద్దములు మార్చితిని. వీటిని తన స్వంత ఖర్చానాలో తన పర్యవేక్షణక్రింద చేయించి ఇచ్చిరి. నా నేత్రములకు చాల మేలు మరియు హాయి గూర్చినవి. వీరు 3 తరముల నుండి ఈ నేత్రపరీక్షలో అమోఘ అనుభవముగల కుటుంబములోనివారు. వారి వంశానుగత అనుభవమే మరింత అనుభవము గలుగుటకు కారణము. ఈకారణాన దినదినము ప్రఖ్యాతి వహించుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్‌గారి నుండి నేత్రవ్యాధి బాధితులు తగు సేవ లభింప జేసికొనగలరని తోటి ప్రజానీకానికి నమ్మకమైన సలహా ఇస్తున్నాను.

6-3-59 (సం॥)

మీరును మీ నేత్ర పరీక్ష చేయించుకొని, కంటి అద్దములు ఎన్నుకొనుటకు దేశపు ప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణుని సేవలను పొందండి. స్త్రీలకు ప్రత్యేక వార్డా యేర్పాటు గలదు.

టార్పాలిన్స్

వర్షాకాల భద్రతకు లభింపగలవు

DAISY TRADING CORPORATION,
Post Box No. 3185,
BOMBAY- 3,
Gram: 'Prooftalp',
Tel. C/o. 20757

ప్లవ సం॥ ఆషాఢ బ॥ దశమి తె. 5-54
కృత్తిక ఉ. 10-50
వా. వ. 8-30 మొ: 5-32 వరకు
(శాలివాహన శకము: 14-5-1883)
5-8-1961 శనివారము

"తనుఁదనయందు నిలిపి
పే రనువున బుద్ధికడ
వె లుఁ గు నచ్చుతుని
స నాతను నగ్రా
హ్యునిఁ జిన్మయు,
నను స్మరించునది
యపునరావృత్తికినై."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

5 ఆగస్టు 1961

శనివారము

ఆంధ్ర జాతీయ కళాశాల

మచిలీపట్నములోని ఆంధ్ర జాతీయ కళాశాల స్వర్ణోత్సవాలు యీ వారము జరుగుచున్నవి. తెలుగు దేశములోని జాతీయ సంస్థలలో యీ కళాశాల సర్వవిధాల విశిష్టమైనది. ఈ ఉత్సవాలలో పెద్దలు చాలమంది పాల్గొనుచున్నారు. స్వయముగా తాత్కాలిక రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణగారు యీ స్వర్ణోత్సవాల ప్రథమ సమావేశానికి అధ్యక్షత వహించినారు. కేంద్ర రాష్ట్ర మంత్రులు, యీ ఉత్సవాలలో పాల్గొని, యీ సంస్థపట్ల తమకుగల ఆదరాభిమానాలను ప్రకటించినారు.

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో జాతీయ విద్యాసంస్థల స్థాపన ఒక ఉజ్వలమైన ఘట్టము. ఆనాడు మెకాలె ప్రవేశపెట్టిన ఆంగ్లవిద్య మన దేశమును అప్పుడు పాలించిన ఆంగ్ల ప్రభుత్వానికి కావలసిన గుమాస్తాలను మాత్రమే సిద్ధము చేయుటకు ఉపయోగపడినదని భావించి, ఆంగ్లవిద్యమీద తిరుగుబాటుగా మన జాతీయ నాయకులు దేశమందలి వివిధ ప్రాంతాలలో జాతీయ విద్యా సంస్థలను స్థాపించినారు. ఆంగ్ల విద్యా సంస్థలను బహిష్కరించి, ఆనాడు విద్యార్థులైన యువకులు యీ జాతీయ సంస్థలలో ప్రవేశించి, విద్యార్జన గావించి తరువాత అత్యున్నత పదవులను అలంకరించిన నిదర్శనాలు మన యెదుట నున్నవి. జాతీయతను, ప్రాచీన సంస్కృతిని, ఆధునిక విజ్ఞానమును మేళవించుకొనిన విద్యావిధానము యీ సంస్థల ఆదర్శము కావలసి యుండును. ఇటువంటి ఉన్నతాదర్శముతో యీ శతాబ్దాదిని మచిలీపట్నములో జాతీయ కళాశాల స్థాపితమై, క్రమక్రమముగా అభివృద్ధి చెందినది. ఈ సంస్థ ఉత్తమ జాతీయ సంస్థగా రూపొందవలెనని దీని స్థాపకులు కీర్తిశేషులైన కోపల్లె హనుమంతరావుగారు యెన్నియో స్వప్నములను గాంచి యుండిరి. ఈ కళాశాల నిర్వహణలో వీరికి తోడ్పడిన పెద్దలు కీర్తిశేషులు ముట్నూరి కృష్ణారావుగారు, డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు. వీరందరి కృషిఫలితముగా యీ కళాశాల దినదినాభివృద్ధి చెందినది. ఈ కళాశాలకు ప్రధాన అధ్యాపకులుగా ఆంధ్ర దేశములోని విజ్ఞానులు, కవులు, రచయితలు పనిజేసిన సంగతి గమనించదగియున్నది. ఈ కళాశాలలో శిక్షణ పొందిన విద్యార్థులలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారివంటి ప్రతిభావంతులు ఉన్నారని చెప్పినచో యీ సంస్థ ప్రాధాన్యము చక్కగా వెల్లడి కాగలదు.

కొంతకాలము క్రింద, యీ జాతీయ కళాశాల పూర్వపు పద్ధతిని వదలిపెట్టి, యితర కళాశాలల వ్యవస్థను అవలంబించినదని మాకు తెలిసినది. ఈ మార్పు యెంతవరకు సమంజసమో తెలియదు. కాని, యీ సంస్థ స్థాపకుల ఆశయాలను గమనించినప్పుడు, యిటువంటి పరివర్తనము అభిలషణీయమట కాదేమోనని తోచుచున్నది. మొత్తముమీద యితర కళాశాలలకన్న యీ కళాశాల నిర్వహణలో ప్రత్యేకత, విశిష్టత ఉండవలసిన ఆవశ్యకత కలదు. అంతేకాదు, యీ కళాశాల భారతీయ సంస్కృతిని, జాతీయతను, ఆధునిక విజ్ఞానమును సమ్మిళితము గావించుకొనిన విశిష్టమైన సంస్థగా రూపొంది అభివృద్ధి చెంది, యితర కళాశాలలకు మార్గదర్శకము కావలసిన ఆవశ్యకత కలదు. ఈ అవసరమును ఆంధ్ర జాతీయ కళాశాల పూర్తి చేయగలదని ఆశించుచున్నాము. తాత్కాలిక రాష్ట్రపతి తమ అధ్యక్షోపన్యాసములో యీ సూచననే చేసిన సత్యము గమనించదగియున్నది.

ఈనాడు ఉన్నత విద్యారంగములో ప్రమాణాలు దిగజారిపోవుచున్నవి. ప్రతి సంవత్సరము వేల సంఖ్యలో ఉత్పత్తియగుచున్న పట్టభద్రులు సరియైన వైజ్ఞానిక స్థాయిని కలిగియుండుటలేదు. జాతీయ సాంస్కృతిక శీలమును యువకులు విద్యాసంస్థలద్వారా అలవరచుకొనలేక పోవుచున్నారని కూడ తాత్కాలిక రాష్ట్రపతి తమ ప్రసంగములో ఉద్ఘాటించినారు. అందుచేత నేటి విద్యావిధానములో ప్రస్ఫుటముగా కనుపించుచున్న యీలోటులను నివారించు విద్యావిధానమును యిటువంటి జాతీయ సంస్థలలో అమలు గావించవలసియుండును. ఆంధ్ర జాతీయ కళాశాల తన ఉన్నతాదర్శాలకు అనుగుణముగా భవిష్యత్తులో యితోధికమైన కృషిగావించగలదని ఆశించుచున్నాము.

చిత్రకళా పరాశర శ్రీ గోలిశేషయ్యకు గౌరవభృతి

హైద్రాబాదు, ఆగస్టు 4

కళాకారుల ఆర్థిక సహాయ ప్రధకము క్రింద చిత్రకళావిశారద శ్రీ గోలిశేషయ్యకు ప్రతినెల రూ. 75లు గౌరవభృతిని రాష్ట్రపతి మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

ఈ భృతి 1961 ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆయనకు యివ్వబడుతుందట. శ్రీ గోలిశేషయ్య తెనాలి కాపురస్తులు. ఆయనగత 30 యేండ్లుగా చిత్రలేఖనంలో కృషిచేసిన ప్రముఖ కళాకారులు.

కలకత్తాలో కాందిశీకుల ప్రదర్శనలు

కలకత్తా, ఆగస్టు 4

తమ అభిప్రాయానికి వ్యతిరేకముగా దండకారణ్య ప్రాంతానికి కాందిశీకులు పోవాలని బలవంతము చేయరాదని కోరుతూ దాదాపు రెండువేల మంది కాందిశీకులు కేంద్ర పునరావాస మంత్రి ఎమ్. సి. ఖన్నా కార్యాలయము ముందు ప్రదర్శనల జరిపారు. ఈ కార్యాలయము మధ్య కలకత్తాలో కలదు.

...—

చుడిబజారులోని మహబూబ్ సాహెబ్ అనే మాంసపు వ్యాపారి తన దుకాణములో పారిశుద్ధ్యపు విధులను పాటించలేదన్న ఆరోపణపై అతనికి నగర మునిసిపల్ మేజిస్ట్రేటు 15 రూపాయలు జరిమానా విధించారు.

సైప్రస్ నుండి రంగూన్‌కు బౌల్స్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

సైప్రస్‌నుండి రంగూన్‌కు ఢిల్లీ మీదుగా నేటి ఉదయము యు. ఎస్. అండర్ స్టేట్ సెక్రెటరీ చస్టర్ బౌల్స్ వెళ్ళారు.

బౌల్స్ ప్రధాని ప్రతినిధులతో మాట్లాడుతూ తాము బర్మా ప్రధానియను కలువబోతున్నామని గత మూడు నాలుగు సంవత్సరాల నుండి వారిని కలువలేదని తెలిపారు.

పాకిస్తాన్‌కు ఈమధ్య యునైటెడ్ స్టేట్సు ఆధునిక ఫైటర్ విమానాల సరఫరా చేయడముపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

శనివారము సాయంత్రము వరకు రంగూన్ నుండి ఢిల్లీకి చస్టర్ బౌల్స్ వస్తారు ఇక్కడ బహుశః ఐదు రోజులుంటారు. ప్రధాని నెహ్రూను కలువగలరు.

ఆగస్టు 7 నుండి 10 వరకు న్యూఢిల్లీలో జరిగే ఆగ్నేయ ఆసియా దేశాలలోని అమెరికన్ దౌత్యప్రతినిధుల సమావేశములో పాల్గొని వారితో సంప్రదిస్తారు. బౌల్స్ వెంట ఇదే విమానంలో 25గురు యు. ఎస్. అధికారులు వచ్చారు.

హైద్రాబాద్‌లో తొలి బాలికల పాలిటెక్నిక్

(మావిలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 4

నేడు ముఖ్యమంత్రిచే ప్రారంభించబడ్డ బాలికల తొలి పాలిటెక్నిక్‌లో 6 కోర్సులకు శిక్షణా సౌకర్యాలు కలిగించుటకు పథకము ఉద్దేశింపబడిందని, అయితే ప్రస్తుతం 4 కోర్సులతోనే ప్రారంభింపబడుతున్నదని పాలిటెక్నిక్ అడ్‌హాక్ కమిటీ కార్యదర్శి శ్రీ ఎమ్. నరసింగరావు నిన్నసాయంత్రం విలేఖరులకు చెప్పారు.

ఎల్. ఇ. సి; ఎల్. ఆర్. ఇ; ఇంటర్మీడియేట్ ఆర్కిటెక్చర్ మూడు సంవత్సరాల కోర్సులు, సెక్రెటేరియల్ ప్రాక్టీస్ రెండు సంవత్సరాల కోర్సు. ఈ నాలుగు కోర్సులకై 150 మందికి పైగా దరఖాస్తులు పెట్టుకున్నారని, అందు 150 గురు శిక్షణకు అర్హులుగా నిర్ణయింపబడి యింతవరకు చాదావు 120 మంది చేరినారని ముందు ముందు తగు ప్రోత్సాహం లభించిన మరో రెండు కోర్సులారంభింప బడుతాయని ఆయన తెలిపారు.

ఆంధ్ర ప్రదేశ్‌కు రెండు బాలికల పాలిటెక్నిక్‌లు అనుమతింప బడినవి. అందు ఒకటి ప్రభుత్వ పక్షాన కాకినాడలో యేర్పాటు చేయబడుచున్నది. రెండవది హైద్రాబాద్ పారిశ్రామిక ప్రదర్శనాసంఘాధ్వర్యమున యిచట ప్రారంభింపబడినది.

పారిశ్రామిక ప్రదర్శన సందర్భమున వచ్చు ఆదాయమును యేదోఒక సత్కార్యమునకు వినియోగించాలను తలంపు గత సంవత్సరమే కలిగిందని, అట్టి తలంపునకు యిపుడు బాలికల పాలిటెక్నిక్ రూపంలో కార్యరూపమివ్వబడుచున్నదని, అందుకగు 17లక్షల ఖర్చులో 11 లక్షలు నాన్ రికరింగ్, 6 లక్షలు రికరింగ్ అని, 6 లక్షలరికరింగ్ ఖర్చులో ప్రదర్శనాసంఘము, రాష్ట్ర ప్రభుత్వం చెరి 20 శాతం, కేంద్రప్రభుత్వం 60 శాతం భరిస్తుందని శ్రీ నరసింగరావు చెప్పారు.

బాలికల శిక్షణకు వీలయినకోర్సులే శిక్షణకై యెన్నుకోబడినాయని, వీలైనంతవరకు మహిళలనే అధ్యాపకులుగా నియమించుట జరుగుతుందని ప్రస్తుతం దాదాపు 18 మంది అధ్యాపకులలో 6 గురు మహిళలు ఉన్నారని, ప్రిన్సిపాల్‌గా హైద్రాబాద్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరుగా పనిచేసే ప్రస్తుతం అదే పదవిలో మహారాష్ట్రలో ఉద్యోగ విరమణ చేయనున్న శ్రీ బి. కె. నల్దుర్కర్ నియమింప బడ్డారనీ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎన్. గుప్త వివరించారు.

ప్రస్తుతం ఫీజు యేదీ వసూలుచేయుట లేదు. పై పెచ్చు 25 శాతం విద్యార్థులకు ఉపకారవేతనాలివ్వబడతాయి, ముందుముందు వసతిగృహానికై కూడ యత్నం చేయబడుతుంది. యిపుడు అవసరమున్న వారికి హాస్టల్ సౌకర్యం ఒనగూర్చబడుతుంది

ఇపుడు ఒక అడ్‌హాక్ కమిటి నిర్వహణ బాధ్యతలనువహించినా ముందు ముందు గవర్నింగ్ బోర్డు యేర్పాటు చేయబడుతుంది. అందు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల యొక్కయు, ప్రదర్శనా సంఘము యొక్కయు, ప్రతినిధులు కొందరు సాంకేతిక నిపుణులు యుంటారు. ప్రిన్సిపాల్ ఎక్స్ అఫీషియో కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

తాత్కాలికముగా కళాశాలకై ప్రదర్శనామైదానములోని ఒకహాలు వినియోగింపబడుచున్నది. మైదానంలోనే 4 ఎకరాల నేలపై 89 లక్షల వ్యయముతో నిర్మింపబడునూతన భవనంలోకి తర్వాత తరలించబడుతుందని శ్రీ గుప్త తెలిపారు.

ప్రదర్శనా సంఘానికి ప్రస్తుతము 3.72 లక్షలసెక్యూరిటీబాండ్లున్నాయి అనికూడ శ్రీ గుప్త చెప్పారు.

మామూలు చెవుడుకు శస్త్ర చికిత్స

బ్రిటిష్ నిపుణుని కృషి

లండన్, ఆగస్టు 4

దక్షిణ యార్క్‌షైర్ ఆస్పత్రులలో పనిచేస్తున్న శ్రీ పి. హెచ్. బిల్స్ రూపొందించిన పద్ధతులలో మామూలుగా వచ్చేరకం చెవుడుకు శస్త్రచికిత్సను రూపొందించారు.

చెవుడురావడానికి చాలా కారణాలుంటయ్. ప్రపంచంలో రెండు మూడుకోట్ల మంది చెవిటి వారున్నారని అంచనా. మామూలుగా ఎక్కువ మందికి వచ్చే చెవుడు వ్యాధిని నయం చేయడానికి ఈ శస్త్ర చికిత్స ఉపయోగపడుతుంది. మహిళలకు ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. గర్భిణులైనప్పుడు ఎక్కువవుతుంది. ఈ రకం చెవిటి వారు ప్రపంచంలో 80,00,000 నుంచి 1,00,00,000 దాకా ఉన్నారని అంచనా.

బయటినుంచి వచ్చే ధ్వని ప్రపాతాలనూ, తరంగాలనూ గూబనుంచి మెదడులోని జ్ఞానవాడులకు పంపించే పొరవంటి అవయవమువద్ద అవసరంగా మెత్తటి ఎముక పెరగడంవల్ల ఈ రకం చెవుడు వస్తుంది. ధ్వని తరంగాలను గ్రహించడానికీ, ప్రసారం చెయ్యడానికీ అవరోధ మౌతుంది ఈ మెత్తటి ఎముక.

బ్రిటన్‌లో తయారయిన ప్రత్యేక సూక్ష్మదర్శిని సహాయంతో ఆ మెత్త ఎముకనుతీసేసి, ధ్వని తరంగాలను సరిగా గ్రహించి, ప్రసారం చెయ్యని నరాలను తొలగించుతారు. సరిగాపని చెయ్యని నరాసికి బదులు రోగి అరచేతి వెనుక నరాలలో ఒక దానినితీసి అమర్చుతారు. వందమందికి శ్రీ బిల్స్ ఈ చికిత్స చేశారు. వారిలో 80 మంది మామూలుగా వినగలుగుతున్నారు.

రాష్ట్రంలో ప్రజారోగ్య కార్యకలాపాలు

హైద్రాబాదు, ఆగస్టు 4

గత జూన్ నెలలో ప్రజారోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు (ఆరోగ్య విద్య) విశాఖపట్నం, శ్రీకాకుళం, కర్నూలు జిల్లాలలో విస్తృతంగా పర్యటించారు. ఆయన అనేక ఏజన్సీ గ్రామాలకు తనిఖీకి వెళ్ళి, ఆ ప్రాంతాలలో బోదవ్యాధిపరిస్థితిని పరిశీలించారు. చదురుపాటుగా కొద్ది కేసులుతప్ప అరకులోయకు చుట్టూరాగల గ్రామాలలో ఎక్కడా బోద వ్యాధిలేదు. శ్రీకాకుళము జిల్లాలో గత జూన్ నెలలో కలరాసోకలేదు. విశాఖపట్నం జిల్లాలోని దుబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 20 మైళ్ళదూరంలోనున్న గుంగుల గ్రామములో కొద్దిగా మశూచికంసోకింది. దుబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్నసిబ్బంది ఆ గ్రామానికి వెళ్ళి వ్యాధినిరోధక చర్యలు గైకొన్నారు.

నిజామాబాదులో కలరావ్యాపించినందువల్ల పాడ్‌నగర్‌లోనూ ఆ పరిసర ప్రాంతాలలోను ప్రజలందరికీ టీకాలువేసే కార్యక్రమం ఫీల్డుస్టడీ, డెమానిస్ట్రేషన్ కేంద్రంచేపట్టింది.

పౌష్టికాహారం: మెదక్ జిల్లా, పటంచెర్వు పంచాయతీ సమితిలోని 8 గ్రామాలలో 96 కుటుంబాల విషయములో యీ నెలలో 8 ఆహార, పౌష్టికాహార సర్వేలు జరిగినట్టు తెలుస్తున్నది. వీటిలో మూడు గ్రామాలలో విస్తరింపబడిన పౌష్టికాహార కార్యక్రమం కూడా అమలు జరుగుతున్నది. ఈ గ్రామాలనుంచి బలవర్ధకమైన ఆహారపదార్థాల సరఫరాకు వ్యక్తులను ఎన్నికచేశారు.

వరంగల్ లోని ప్రాంతీయపౌష్టికాహార ఆరోగ్యయూనిటు మహబూబాబాదు పంచాయతీ బ్లాకులోని జమండ్లపల్లి, మోదుగులగూడెం గ్రామాలలో 2 ఆహార సర్వేలు జరిపింది

471 మందికి వైద్య పరీక్ష జరిపి అవసరమైన చికిత్సచేశారు. జబ్బుచేసే ప్రమాదంగల వ్యక్తులకు బలవర్ధకమైన ఆహారవస్తువులు పంచిపెట్టారు.

రాష్ట్ర కేంద్ర పౌష్టికాహార ప్రయోగశాలలో ఆహార పదార్థాలను (వండినవి, వండనివి) పరిశీలించే పని జరుగుతున్నది. ఈ నెలలో దిగువ పేర్కొన్న ఆహార పదార్థాలను ప్రయోగశాలలో పరిశీలించారు.

దుంపలు: 1. తీటుదుంపలు, 2. ముల్లంగి, 3. బంగాళాదుంప, 4. చిలగడదుంప.

పండ్లు: 1. జామ, 2. నారింజ, 3. బొప్పాయి, 4. నిమ్మ.

తుయ: ఈ నెలలో మొత్తం 1,77,211 మందిని పరీక్షించి, 52,918 మందికి బి. సి. జి. టీకాలు వేశారు.

బి.సి.జి. టీకాలువేసే కార్యక్రమం రాష్ట్రంలోని అయిదుమండలాలలోను రెండవపర్యాయం కొనసాగుతున్నది. హైద్రాబాదు, సికింద్రాబాదు నగరాలలో శిశువులకూ, పిల్లలకు టీకాలు వేసే కార్యక్రమము కూడా అమలు జరుగుతున్నది.

కుటుంబనియంత్రణ: రాష్ట్రంలో జూన్ నెలాఖరునాటికి 76 గ్రామాలలోనూ, 60 పట్టణాలలోను కుటుంబ నియంత్రణ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

రాష్ట్ర ప్రణాళికా సలహా సంఘం

హైద్రాబాదు, ఆగస్టు 4

1961 సెప్టెంబరు 2 వ తేదీన హైద్రాబాదు సెక్రటేరియట్ కమిటీ హాలులో ప్రణాళికా సలహా సంఘపు నాల్గవ సమావేశం జరుగుతుంది. సమావేశంలో రెండవ పంచవర్ష ప్రణాళికాకాలంలో జరిగిన అభివృద్ధిని పరిశీలించి, 1961-62వ సం॥. పథకాలవిషయమైనసమాలోచన జరుపుతారు పంచాయతీ బిల్లు సెలక్టు కమిటీ

హైద్రాబాదు శాసనసభా భవనములోని కమిటీ హాలులో 1961 ఆగస్టు 28 వ తేదీ ఉ. 10-30 గంటలకు, సంయుక్త సెలక్టు కమిటీ సమావేశమై ఆంధ్ర ప్రదేశ్ గ్రామ పంచాయతీ బిల్లు (1959) పై చర్చ జరుపుతుంది.

రావినది వరదల వల్ల పంటలకు నష్టం

అమృతసర్ జిల్లాలోని 265 గ్రామాలలో

అమృత్‌సర్, ఆగస్టు 4

రావి దాని ఉపనదులు పొంగడంవల్ల అమృతసర్ జిల్లాలోని 265 గ్రామాలలో ఖరీఫ్‌పంటకు చాలా నష్టము కలిగింది. ఈ గ్రామాలుతరన్ అమృతసర్ పట్టి అంజల్ తహసీల్‌లకు చెందినవి. వరదల వల్ల వరి, మిరప ప్రతి మొక్కజొన్న, జొన్నపంటలకు నష్టము కలిగింది.

గుంటూరుకు ఆటోమాటిక్ టెలిఫోన్ సౌకర్యం

త్వరలో లభించగలదని పోస్టుమాస్టర్ జనరల్ వివరణ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 4

పోస్టుమాస్టరు జనరల్ శ్రీమర్కస్ డిలిమ పత్రికావిలేఖరులతో యిటీవల మాట్లాడుతూ, మాతనముగా ప్రవేశపెట్టబడనున్న టెలిఫోను పద్ధతి భారత దేశము మొత్తానికి సంబంధించిన విధానమనీ, అయినా ఇది ఒక కమిటీ పరిశీలనలో గలదనీ, గుంటూరునకు ఆటోమాటిక్ టెలిఫోను పద్ధతి మూడవ ప్రణాళికా కాలములోగా రాగలదనీ, తాము ఈ ప్రణాళికా కాలంలో జరుగవలసిన వానిని గూర్చి ఒక ప్లానును తయారుచేసి ఉంచామనీ అన్నారు.

ఆంధ్ర జిల్లాలన్నింటికీ పోస్టలు డివిజనులు ఏర్పాటు చేయబడినవనీ, ఇటీవలనే అనంతపురంలోగూడా ఏర్పడిందనీ, ఈ ఏర్పాటువలన పనులు సులభముగా, త్వరితముగా జరుగు సవకాశము గలదనీ పి.ఎం.జి. అన్నారు.

గుంటూరులో రెండవసారి అనగా ఉదయము 8 గంటలకుగూడా ఉత్తరాల బట్వాడా ఇకనుంచి జరుగుననీ, కలెక్టరాఫీసు పోస్టాఫీసులో మరొక ఉత్తరాల బట్వాడా ఆఫీసు నెలకొల్పబడగలదనీ, దానివల్ల ప్రజలకు చాలా సౌకర్యాలు లభించగలవనీ పి.ఎం.జి. అన్నారు.

గుంటూరు విజయవాడ మధ్యగల టంక్ టెలిఫోనుల రద్దీ తగ్గించటానికై గుంటూరులో మరొక 4సర్క్యూట్లు నెలకొల్పబడనున్నాయనీ, పి.ఎం.జి. తెలియ జేశారు.

అనంతరము భారత వాణిజ్యమండలి కార్యాలయానికి వెళ్ళారు.

...—

తటస్థ దేశాల సమావేశం

మూడవ బ్లాకు నిర్మాణం ఉద్దేశ్యం కాదని టిటో వివరణ

బెల్‌గ్రేడ్, ఆగస్టు 4

వచ్చేనెల బెల్‌గ్రేడ్‌లో జరిగే తటస్థ రాజ్యాలసభ క్రొత్తబ్లాక్ నిర్మాణానికి కాదని ప్రసిడెంట్ టిటో ఇక్కడ పేర్కొన్నారు.

ఐదురోజుల పర్యటనకై ఇక్కడికి వచ్చిన ఘనాఅధ్యక్షులు ఎన్. క్రుమా గౌరవార్థము ఇచ్చిన విందులో మాట్లాడుతూ శాంతియుత సహజీవన్య విధానాన్ని రూపొందించడమే ఈ సమావేశ ఉద్దేశ్యమన్నారు.

ఒంగోలులో శాశ్వత అగ్నినిర్వాపక కేంద్రం

ఒంగోలు, ఆగస్టు 3

శ్రీ గుడుతులు. పి. హెచ్. యస్. రాజు (అగ్నినిర్వాపకవిభాగ అధికారి) కె. జగదీశ్వరరావు (జిల్లా ఫైర్ ఆఫీసరు) గారలు ఇటీవలనే ఒంగోలు నకువచ్చి, యీ పట్టణమున శాశ్వతముగానొక అగ్నినిర్వాపక కేంద్రమును యేర్పాటు చేయుటకు తగిన అవశ్యకతను పరిశీలించిరి.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ వరదా నారాయణరావు, మునిసిపల్ కమీషనరు శ్రీ యన్. రామశాస్త్రులు నాయుడు గారలతో యీ సందర్భమున అవసరమగు చర్చలు జరిపిరి.

తదుపరి పరిశీలన అనంతరము ఈ నెల 22వ తేదీనుండి శాశ్వత అగ్ని నిర్వాపక కేంద్రమును యేర్పాటు చేయుటకు నిశ్చయించిరి.

బెల్లంపై కొనుగోలు పన్ను

రద్దును గూర్చి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆర్థిక మంత్రి వెల్లడి

హైద్రాబాదు, ఆగస్టు 4

బెల్లంపై పన్నును రద్దు చేయు విషయమై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ఆలోచిస్తున్నదని నేడు రాష్ట్ర శాసన సభలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు.

సాధారణ అమ్మకంపన్ను (రెండవ సవరణ) బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి బెల్లం ధరలు పడిపోయినందున బెల్లంపైగల కొనుగోలు పన్నును రద్దుచేయాలని బెల్లం వర్తకుల సంఘం ప్రభుత్వాన్ని కోరినదని తెలిపారు.

సాధారణ అమ్మకమువన్ను చట్టం అమలులోగల కొన్ని ఇబ్బందుల తొలగించడానికి దీనిని సమర్థవంతంగా అమలు పరచుటకు గాను ఈ సవరణ బిల్లు ప్రతిపాదింపబడినది.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) బెల్లంపై పన్నును రద్దుచేయాలని కోరారు. పన్నుల ఎగవేతను నిర్మూలించడానికి తగు చర్యలు తీసుకోవాలని వాదించారు.

ప్రతి పక్షాల సవరణల నిరాకరించిన మీదట సభ ఈ బిల్లును ఆమోదించినది.

బెల్లం అమ్మకంపై రాష్ట్ర ప్రభుత్వానికి సాలీనా వస్తున్న ఆదాయము రు. 19 లక్షలని ఆర్థిక మంత్రి సూచించారు.

అమ్మకంపన్ను సందర్భంగా తలెత్తే వివాదాల విచారణ అధికారాన్ని ఇస్తూ "అసిస్టెంట్ కమిషనర్స్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్" అనే క్రొత్త కేడర్ నిర్మాణానికై సాధారణ అమ్మకంపన్ను చట్టానికి సవరణను ప్రతిపాదించే మరొక బిల్లు గూడా శాసనసభచే ఆమోదింపబడినది. ప్రస్తుత చట్టాన్ని అనుసరించి ఇట్టి వివాదాలను పరిపాలన వ్యవహారాలను డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు చూస్తున్నారని అందువల్ల చాలావని బకాయలేపడిపోయిందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ కారణముగా ఐదుగురు అసిస్టెంట్ కమిషనర్ పోస్టులు ఏర్పరచబడినవని వీనిపై సాలీనా జరిగే వ్యయం రు. 35 వేలకు ఉంటుందని వివరించారు.

తొలుత సభ స్వాభావిక నేరస్తుల బిల్లు ద్వితీయ తృతీయ పరిశీలనల పూర్తిచేసింది.

పంజాబీ సూబాసమస్య

భారత ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 4

భాషా ప్రాతిపదికపై పంజాబ్ రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలన్న అకాలీదళ్ కోర్కెను అంగీక

8వ సంయుక్త వారం!
శాంతికళా ఫిల్మ్స్
శాంత
సాగర్- హైదరాబాద్.
ప్యారడైజ్
సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30
రాజరాజేశ్వరి అశోక్
వరంగల్. నిజామాబాద్.
—ఈస్టు ఇండియా విడుదల.

16 వ వారము!
ప్రసాద్ ప్రొడక్షన్స్:
సుమంగళి
తా: రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్, లలితాపవార్.
రాయల్- హైదరాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
14 వ వారం
రీగల్ - లామార్.
11 వ వారం!
చంద్రకాంత్ లక్ష్మి
రాయ్‌చూర్. నాందేడ్.
7 వ వారం:
సైదియా -బొరంగాబాదు.
2 వ వారం:
న్యూ మదన్- గుల్బర్గా

4 వ సంయుక్త వారం!
అనుపమ చిత్రావారి:
ప్యార్ కి ప్యాస్
[సినిమాస్కోప్ & గేవాకలర్]
బసంత్- హైదరాబాద్ అలంకార్- సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
—కవితా పిక్చర్స్ విడుదల.

తగ్గింపు రేట్లతో
నేడు, రేపు ఉ॥ 11-0 గం॥ తెలుగు ప్రత్యేక ఆటలు:
బాలరాజు (తెలుగు)
(కొత్త ప్రింటు)
తా॥ నాగేశ్వరరావు, అంజలీదేవి, ఎస్. వరలక్ష్మి.
ప్రభాత్- హైదరాబాద్
రేట్లు:- 1-60, 1-20, 0-80 మరియు 0-40 న. పై.
[Bahar]

11 వ సంయుక్త వారం!
భరణీ
వారి: బాటసారి

నిర్మాత, దర్శకుడు: పి. రామకృష్ణ
తా: భానుమతి, నాగేశ్వరరావు, జానకి.
కమల్- హైదరాబాద్. నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
పిక్చర్ ప్యాలెస్ -నిజామాబాద్. తదుపరిమార్పు: కృష్ణ-నల్గొండ
—నవయుగ.

నేడే చూడండి!
కె. పి. ఆర్ట్. ప్రొడక్షన్స్ వారి:
కన్నకొడుకు
తా॥ జగ్గయ్య, దేవిక, కృష్ణకుమారి, రమణారెడ్డి.
విజయలక్ష్మి అమీర్‌పేట ఆటలు: 2-45, 6-00, 9-30
2వ వారం: 9-8-61 నుండి
తీరందాజ్ - కరీంనగర్. వెంకట లక్ష్మి- ఖమ్మం.
—పూర్ణా విడుదల.

2వ వారము
విశాల్ ప్రొడక్షన్స్
కనకదుర్గ పూజా మహిమ
తా: కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల.
చిత్రా-సికింద్రాబాద్. సెలెక్టు-బొల్లారం.
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.
—పూర్ణా విడుదల.

హైదరాబాదు-ఎ

ఆదివారం, ఆగస్టు 6

105.4 మీ (740 కిలోసై)

ఉ॥ 3-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, (విజయవాడనుండి 8లే) 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా. 7-15 అమరవాణి, 7-30 శ్యామలా దేవి: ఖయాల్ దేసి, 7-45 సంగీత శిక్షణ, 8-00ఆం-వా, 8-15 హిం-వా. 8-30 ఇండియన్ మాస్ట్రోస్, 8-35 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 "బచ్చోం కీలియే" 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12.30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, పిల్లల కార్యక్రమము, 3-00 విజయవాడ వలె, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి, 7-00తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, చిత్ర సంగీత్, 7-30 ఏక్ రాగ్, నాటిక (ఉర్దూ), 8-00 సత్రి సీమ, 8-30 శ్యామలా దేవి: ఖయాల్ పూరియా, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీ నుండి 8లే), 9-45 శ్యామలా దేవి: ఖయాల్, 10-00 జంత్ర సమ్మేళనము: నిలయ విద్వాంసులు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 డి. సరోజ, ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి: వయొలిన్, అట్లూరి వెంకటేశ్వరరావు: మృదంగము, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎవలె. 2-10 శాస్త్రీయ సంగీతం, డి. కె. పట్టమ్మాళ్, 2-30 హైదరాబాదు ఎ వలె, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-0 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 డి. సరోజ, 8-00 హైదరాబాదు ఎ వలె, 9-15 రాగ లక్షణం దేవక్రియ, ఉదాహరణాత్మక ప్రసంగము, వింజమూరి వరదరాజ అయ్యంగార్, 9-30 హైదరాబాద్ ఎ వలె. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

257.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 అమరవాణి, (హైదరాబాద్ నుండి 8లే), 7-30 త్యాగరాజ కృతి సమామ్నాయం: ఎస్. ఆర్. జానకిరామన్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎస్. సుబ్బులక్ష్మి: 1-00 అలీఅక్బర్ ఖాన్: సరోద్, 1-30 లలిత సంగీతం: పి. విక్టర్ 1-50 తె-వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 రాగ రాగిణి, నాటిక రచన: గొల్లపూడి మారుతీరావు, సమర్పణ: ర.న.న. సమాఖ్య, విజయవాడ, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పలత, 8-00 ఎమ్. వి. రమణ మూర్తి, ఎన్. సిహెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, డి. రామ మోహనరావు:మృదంగం, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: వి. విక్టర్ 9-30 ఢిల్లీ నుండి 8లే, 9-55 లయవిన్యాసం: పాల్ఘాట్ టి. ఎస్. మణిఅయ్యర్:మృదంగం 10-00 ఎస్. సుబ్బులక్ష్మి, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

"మిత్ర బృందము" సప్త వార్షిక నాటక పోటీలు

పాలకొల్లు, ఆగస్టు 4

"మిత్ర బృందము" సర్వసభ్య సమావేశము పురపాలక వైస్ చైర్మన్, వర్తక మండలి అధ్యక్షులూ అయిన శ్రీ బొండాడ వెంకటాచార్యుగుప్తగారి అధ్యక్షతన సమధ్య జరిగింది.

నూతన కార్యనిర్వాహక వర్గ ఎన్నికలు జరిగిన తరువాత యథా విధిగా యీ సంవత్సరము కూడా అరవ వార్షికోత్సవముగా అక్టోబరు 14వ తేదీ నుంచి అయిదు రోజులు నాటక పోటీలు దేవులపోలులో జరపడానికి, కళాసంగములో ప్రముఖులయిన కొందరిని ఆహ్వానించడానికి ఏకగ్రీవముగా తీర్మానించడమైనది.

ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం అధ్యక్షులు శ్రీ ఇయ్యపు పాండురంగారావు బి. ఎ. బి. యల్; ఉపాధ్యక్షులు శ్రీ పెనుగొండ వెంకటరత్నం, కార్యదర్శి శ్రీ బి. వి. రాధారమణగుప్త సహాయ కార్యదర్శులు, శ్రీ చుండూరి వెంకటరామరెడ్డిబాబు బి. ఎ, గమిని మాణిక్యాలరావు బి. కాం, ఆలపాటి రామకోటయ్య, సముద్రాల నాగేంద్రకృష్ణప్రసాద్, దేవత ఆదిపట్టాభి రామమూర్తి, కోశాధికారి శ్రీ శ్రీభాకొల్లు రామబ్రహ్మంగార్లు మరి 8 గురుతో నిర్వాహక వర్గము కూడ ఎన్నికయినది.

అత్యుత్తమ కళారూపాల్ని సృష్టించడానికి ఇతోధిక పోత్సాహాన్ని కళాకారులకు అందించడమే ప్రధాన లక్ష్యంగా భావించి గత అయిదు సంవత్సరాలు యీ పోటీలు "మిత్ర బృందము" విజయవంతముగా నిర్వహించింది.

ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతాల వారయినా పాల్గొనే అవకాశము వుంది. ప్రదర్శనలలో ప్రతీ అంశానికీ బహుమతులు ఏర్పాటు చేయబడినవి. తి॥30-8-61 లోగా నిర్ణీతమైన దరఖాస్తు పత్రము పూర్తి చేసి పంపాలి. కాబట్టి యీ పత్రాలకూ, ఇతర వివరాలకూ కార్యదర్శి "మిత్రబృందము", పాలకొల్లు అడ్రసుకు వెంటనే వ్రాయగోరుతున్నాం.

ఇండియన్ ఎకనమిక్స్ ఇన్‌స్టిట్యూట్

అధ్యక్షస్థాన మాజీమంత్రి శ్రీ పి. నిమ్మారెడ్డి కొన్నివ్యవసాయ సమస్యల్ని గురించి ఆగస్టు 7 సాయంత్రము 5-30లకు ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో ప్రసంగిస్తారు.

దేవరకొండ వార్తలు

దేవరకొండ, ఆగస్టు 4

స్థానిక జి. వి. సెకండరీ పాఠశాల విద్యార్థి సంఘము ఎన్నికలు 31 వ జులైన జరిగినవి. క్రింది కార్యవర్గము గెలుపొందినది. శ్రీయుతులు పర్వర్ (అధ్యక్షుడు), కుమారస్వామి (ఉపాధ్యక్షుడు), జగ్వాల్ రెడ్డి (వ్యవహార కార్యదర్శి), జగతయ్య (సహాయ కార్యదర్శి), నారాయణరెడ్డి (కార్యాలయ కార్యదర్శి) స్థానిక కేంద్రప్రాథమిక పాఠశాలలో 31 వ జులైన వనమహోత్సవము అతివైభవముగా జరుపబడినది.

దేవరకొండలో మలేరియా శాఖ తరపున ప్రతియింట డి. డి. టి. చల్లబడుచున్నది.

దేవరకొండలో రాత్రింబవళ్ళు విద్యుచ్ఛక్తి కావాలని ఇక్కడి ప్రజలు కోరుచున్నారు.

స్థానిక జి. వి. సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. కృష్ణారావుగారి బదిలీ అయిపోయినందున వారి స్థానే శ్రీ టి. లక్ష్మారెడ్డిగారు ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తారని తెలిసినది.

ఆర్. టి. సి. బస్సు డిపో వద్ద బస్సుస్టాండు లేనందున ప్రయాణీకులకు చాలా కష్టముగా నున్నది. ఆర్. టి. సి, వారు ఒక బస్సుస్టాండు, కట్టించడము అత్యవసరము.

గ్రూప్ కోపరేటివ్‌ల రద్దుసమస్య

నిజామాబాద్‌లో గీతపారిశ్రామికుల నిరసన

(మా.వి)

నిజామాబాద్, ఆగస్టు 4

అక్టోబర్ నుంచి గ్రూప్ సహకార సంఘాలను రద్దుచేయడంపట్ల నిజామాబాద్ గీతపారిశ్రామికులు తమనిరసన తెలుపుతు ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వాపసుతీసుకొని గీతపారిశ్రామికుల హక్కుల రక్షణకై దోహదంచేయాలని ప్రార్థించారు.

పిట్లం హత్యకేసులో ఇద్దరికి జన్మఖైదు

జాన్సవాడ తాలూకా పిట్లము గ్రామ ప్రాంతములోని జొన్నచేనులో జరిగిన హత్యకుకారకుల నేరముపై బాలుగా, వీరిరు అనేఇద్దరికి నిజామాబాద్ సెషన్ జడ్జి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

ఆరోగ్యవైద్యశాఖల సిబ్బంది యూనియన్

నిజామాబాద్ ఆరోగ్యవైద్యశాఖల సిబ్బంది యూనియన్ సమావేశము జరిగి ఈయూనియన్ ఉద్యోగులముఖ్య సమస్యలపై చర్చజర్పినారు. ఐ. ఎన్. టి.యు.సి. అధ్యక్షులుగా శ్రీ వెంకటస్వామి ఎన్నికైనట్లు తెలిసి సభ్యులు హర్షాన్ని ప్రకటించారు.

ఉపాధ్యాయుని ఆత్మహత్య

నిజామాబాద్‌లో ప్రభుత్వమిడిల్ స్కూల్‌లో పనిచేస్తుండిన ఉపాధ్యాయుడు శ్రీకొమ్మూరు కృష్ణరావు బి.వి. ఇటీవల నిజామాబాద్‌కు రెండు మైళ్ల దూరమున గుడ్సు బండిక్రింద పడి ఆత్మహత్య చేసుకొన్నాడు.

భాగపల్లి చెరకుడిపో

నిజాం సుగర్ ఫ్యాక్టరీ డిపో గత 18 సంవత్సరములనుండి భాగపల్లి గ్రామంలోనున్న చెరకుడిపో ఎత్తివేయాలని తలపెట్టినట్లు తెలుస్తూంది. ఇందువల్ల కొమన్‌పల్లి, భాగపల్లి, కళ్యాపూర్, తాడ్‌బిలోల గ్రామాల రైతులు ఇబ్బందులకు గురికాగలరు. కనుక ఫ్యాక్టరీ మేనేజింగ్ వారు ఈ డిపో ఎత్తివేయుట నిరమించుకోవలయునని ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

మెట్రిక్ తూకాలను వాడనివారిని శిక్షించాలి

విజయవాడ

కాఫీ కిరాణావర్తకుల తీర్మానం

విజయవాడ, ఆగస్టు 4

విజయవాడలో కొందరు వర్తకులు ఇప్పటివరకూకూడా మెట్రిక్ తూకాలను, కొలతలను అమలుపరచక,పాత తూకాలనే వాడుచున్నారనీ, అట్టి వారిపై ప్రభుత్వము తక్షణమే చర్యగైకొనాలనే రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ జులై 30వ తేదీన యిచట జరిగిన విజయవాడ కాఫీ, రిసైలు రాణా అండ్ జనరల్ మర్చంట్సుకి అసోసియేషన్ సర్వసభ్య సమావేశములో తీర్మానించారు. సభకు శ్రీ బొమ్మిశెట్టి రామలింగస్వామి అధ్యక్షత వహించారు.

యీ సంఘ ద్వితీయ వార్షికోత్సవము జరుపుటకుగాను ఆహ్వానసంఘ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీయుతులు పల్లపోతు శ్రీరామమూర్తి, గుర్రం పుల్లయ్యగార్లను యెన్నుకొన్నారు.

రాష్ట్ర రిసైలు కిరాణా వర్తక మహాసభను ఏర్పాటు చేయుటకుగాను శ్రీయుతులు మద్దాళి వెంకటసుబ్బయ్య, పొట్టి వెంకటేశ్వర్రావుగార్లనుఆహ్వాన సంఘ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు.

నల్లగొండ ప్రాంత ఉపాధ్యాయుల సమావేశం

నల్లగొండ, ఆగస్టు 4

నల్లగొండ స్థానిక బహుళార్థ సాధకోన్నత పాఠశాలఆవరణలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము నల్లగొండ మరియు నార్కెట్టుపల్లి వారల సర్వ సభ్యసమావేశము జరిగినది. గ్రామ గ్రామాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, స్థానికోపాధ్యాయులూ సుమారు 800మంది ఈ సమావేశములో పాల్గొనిరి.

రెండు సంవత్సరముల నుండి తెలంగాణమందలి ఉపాధ్యాయుల క్లిష్ట సమస్యలు అపరిష్కృతములుగా నున్నవి "పే కమిటీ"రిపోర్టు వెలువడి ఈ నాటికి రెండు సంవత్సరములైనను ఉపాధ్యాయులకు జరుగవలసిన "ఫిక్సేషన్"పూర్తి కాలేదు. ఉపాధ్యాయులకు లభించవలసిన బకాయిలు లభించలేదు. ప్రభుత్వమువారు వెలువరించు ప్రతిఉత్తర్వు ఉపాధ్యాయులకు అనేక నూతన సమస్యల ఉత్పన్నము చేయుచున్నది. ఉపాధ్యాయుల న్యాయ సమ్మతమైన కోర్కెల ప్రభుత్వమున కెన్నిమారులువిన్నవించి నమూ"తెలంగాణా ఉపాధ్యాయులు అదృష్టవంతు"లని ప్రభుత్వ మందలి ఒకవర్గము దుష్ప్రచారముగావించుచున్నది. ఉద్దేశపూర్వకముగా తెలంగాణ ఉపాధ్యాయులకు అన్యాయము చేకూర్చుచున్న ప్రభుత్వమందలి కొందరి పాలికవైఖరి, ఏరాష్ట్రమందునూ కనీ-వినీ యెరుగని మూడువిధముల కరువు భత్యములను ఒకేప్రాంతమందు నివసించుచున్న ఉపాధ్యాయులకు వర్తింపచేయుట ఇంటి అద్దెను ఆంధ్ర ప్రాంతమందలి ఉపాధ్యాయులకు ఎక్కువగా నిచ్చి-తెలంగాణమందలి ఉపాధ్యాయులకు తగ్గించుట మొదలగు విషయములలో ప్రాంతీయ భేదములు కల్పించుచున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శ్రీ సి రామయ్యప్రధాన కార్యదర్శి, శ్రీ కె. రామచంద్రారెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ వి. పి. రాఘవాచార్యులు ఎం.ఎల్.సి. గారలుమరియు పరిషత్తు నాయకులు ఉపన్యసించిరి.

15 వ ఆగస్టులోగా ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వముపరిష్కరించవలయునని సభ్యులు ఏకగ్రీవముగా తీర్మానించిరి.

మాదర్—ఎ-దక్కన్ స్కాలర్ షిప్పులు

హైదరాబాదు, ఆగస్టు 4

మాదర్-ఎ-దక్కన్ స్కాలర్ షిప్పులు 1961-62 వ సంవత్సరంలో కొత్తగా పొందడానికి అభ్యర్థినులు విద్యాశాఖకుదరఖాస్తులుపెట్టవచ్చును. తెలంగాణా ప్రాంతంలోని కళాశాలల్లోనూ, హైదరాబాదు,సికింద్రాబాదు నగరాలలోని కళాశాలల్లోను చదువుతున్న తెలంగాణా ప్రాంతానికిచెందిన అభ్యర్థినులకు మాత్రమే యీసంవత్సరములో కొత్తగా స్కాలర్ షిప్పులు మంజూరుచేస్తారు. వెనుకబడిన తరగతుల అభ్యర్థినులు అవిషయాన్ని ధృవపరుచు సర్టిఫికెటును కలెక్టరునుంచిగానీ, తహశీల్దారు నుంచిగానీ లేదా సాంఘిక సేవశాఖనుంచిగానీ పొందవలెను.

ఇదివరకే యీ స్కాలర్ షిప్పు పొందిన బాలికలకు మళ్లీ కొత్తగా దరఖాస్తు పంపాల్సిన అవసరం లేదు. వారుచదివేవిద్యాసంస్థనుండి అభివృద్ధి రిపోర్టులను తెప్పించి అర్హులైన వారికి స్కాలర్ షిప్పులు పునరుద్ధరించబడతాయి. కొత్తగా పొందగోరే విద్యార్థినులు తమ విద్యాసంస్థద్వారా నిర్ణీత ఫారములో దరఖాస్తులు పంపుకోవచ్చును. నేరుగా పంపిన దరఖాస్తులు స్వీకరించబడవు. దరఖాస్తు ఫారములను ఆర్థికశాఖ ఎకౌంటంట్సు విభాగం గది నెం. 17 సెక్రెటేరియేటు, హైదరాబాదునుండిగానీ, జిల్లా విద్యాశాఖాధికార్లనుండిగానీ 13 నయాపైసలు చెల్లించి పొందవచ్చును. దరఖాస్తులు 1961 సెప్టెంబరు 15 వ తేదీ హైదరాబాదులోని విద్యాశాఖ కార్యదర్శికి, తమ తమ విద్యాసంస్థల అధిపతులద్వారా చేరునట్లు పంపవలెను.

సుగర్ టెక్నాలజీలో అసోసియేట్ షిప్‌కోర్సు-అంతిమ పరీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 4

సుగర్ టెక్నాలజీలో అసోసియేట్ షిప్‌కోర్సు అంతిమ పరీక్షలో ఈ సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థుల పేర్లు ప్రకటించారు. వారిలో ఈక్రింది వారు కూడా ఉన్నారు. శ్రీ వి. రామారావు, శ్రీ ఆనందప్రకాష్, శ్రీ బి. పి. శర్మ, శ్రీ వి. కె. వర్మ, శ్రీ ఎం. సోమసుందరం, శ్రీ కె. వి. రత్నం, శ్రీ బి. ఎన్. శ్రీవాస్తవ, శ్రీ జె. నరసింహారావు, శ్రీ ఎన్. ఎస్. వెంకటసుబ్బారావు, శ్రీ పి. వేణుగోపాలరావు

ధృవపేట మహాంకాళి భక్త సమాజము

సమాజమువారు అమ్మవారి పండుగ ప్రతి సంవత్సరము వలె యీ సంవత్సరము 6 ఆగస్టు 1961 ఆదివారము రోజున జరుపుటకు నిశ్చయించారు.

పాలేరుస్ వాసహారాలు
మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, ఆగస్టు 4
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	58-00 62-50
గుజ్జులు ..	62 00 64-00
నెం. 10 నెంబర్లు	59-00 62-50
దొడ్డు బియ్యం	56-00 57-75
గర్కలు	53-00 57-00
నాణకరాలు	63-00 64-20
బంగారుతీగెలు	65-50 67-50
గౌ బైబియ్యం	52-00 53-50
24 నెంబర్లు	65-00 67-50
ఎస్. కె. కె. బియ్యం	64-00 63-00
కొత్త సాంబర్లు	66-00 76-00
పాతసాంబర్లు	68-0 077-00
కుసుమబియ్యం	60-00 62-00
పచ్చజొన్నలు	82-00 84-00
చట్టిజొన్నలు	85-00 87-50
తెల్లజొన్నలు	38-00 40-50
వసుపు	118-00 120-00
కందులు పెద్దవి	43-00 45-50
కందులు చిన్నవి	36-00 38-75
మినుములు	55-00 60-00
సెనగలు	44-00 48 00
పెసలు	50-00 52-00
పులవలు	35-00 35-50
తెల్లం	28-00 30-00
మిరపకాయలు	85-00 130-00
చింతపండు	55-00 90-00
ఎల్లిగడ్డ	55-00 80-00
పుల్లిగడ్డ	24-00 29-60
తెల్ల నువ్వులు	140-00 160-00
ఆముదాలు	65 00 67-00
ధనియాలు	84 00 90-00
కుసుమలు	50-00 54-00
యిలాతిపల్కు-పెద్దది	118-00 121-00
యిలాతికాయ సం॥18	82-00 83-50
బన్సి గోధుమలు	58-00 59-00
శర్బతి గోధుమలు	48-00 54-00
పత్తిగింజలు	30-00 37-00
కందిపప్పు పెద్దది	59-00 61-00
కందిపప్పు చిన్నది	53-00 55-00
సెనగపప్పు	49-00 55-00
మినుపపప్పు	75-00 77-00
పెసరపప్పు	72-00 77-00
పల్కునూనె 10 కిలో	22-00
కల్నిపిండి	24-00
అనుములు	39-00 47-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువ్రాయించినాము.గిట్టినవరకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు
ఫోన్ నెం. 4890.
హైదరాబాదు, ఆగస్టు 4

బంగారము	140-50
అశోక్ చీపులు	140-75
సవరన్	94-00
వెండి 100 తు.	282-50
చిల్లర	2-34

కల్వకుంటలో నూతన పాఠశాల భవన ప్రారంభం

మెదక్, ఆగస్టు 4

కల్వకుంటలో నూతన పాఠశాల భవనానికి కలెక్టర్ శ్రీ టి. ఎన్. గఫూర్ ప్రారంభోత్సవం జరిపారు. మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఆర్. నరసింహారెడ్డి పుత్సవాని కధ్యక్షత వహించారు.

కలెక్టర్ అధ్యక్షతన నిజాంపేట గ్రామంలో పొదుపుదినం జరుపబడింది. ఈ సందర్భమున 600 రూపాయలు సేకరించబడినవి. తర్వాత కలెక్టర్ బహుమతి బాండ్లను కూడ విక్రయించాడు.

భూములు లేనివారికి భూములను పంచుటలో మెదక్ జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. జాంసింగ్ గ్రామంలో 200 ఎకరాల పట్టాస నడులు భూములు లేనివారికి యీ మధ్య పంచబడినవి.

అష్టగ్రహకూటారిష్ట ప్రశాంతికై నవగ్రహ మఖసహిత కోటి హవన పూర్వక విశ్వశాంతి మహాయాగము

121 రోజులు అతిరుద్రాభిషేక కోటిబిల్వ కుంకుమార్చన, నవగ్రహ నక్షత్ర మంత్రాది వివిధ పురశ్చరణాది కార్యక్రమములతో చివర 11 రోజులు 108 హోమకుండములయందు కోటి హవనాత్మకమైన యీ మహాక్రతువును ఈ ప్లవనామ సంవత్సరం శ్రావణ శుద్ధ పంచమి తి.13-8-61 రోజున సికింద్రాబాదయందలి లాలాగుడి శివాలయమునందు ప్రారంభింపబడును. భక్తులందరు విశేషసాహాయ్యమును జేయగలరని శ్రీ నిర్మల అంజయ్య సిద్ధాంతి కోరుతున్నారు.

క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్ల కొరకు శిక్షణ
1961 అక్టోబర్ 1 తేదీనుండి సెంట్రల్ ప్రారంభం

దిగువ సుదాహరించిన వృత్తులలో క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లకు తగిన శిక్షణ కొరకు సెంట్రల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్స్ పూణా-పూనా (మహారాష్ట్ర), న్యూఢిల్లీ, కలకత్తా, కాన్పూర్లలో ఏర్పాటు గావించబడిన వాటిలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

సి. టి. ఐ; పూణా-పూనా: డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్), ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, మెషినిస్టు, మెకానికల్ (మోటార్) షీట్ మెటల్ వర్కర్, టర్నర్, వెల్డర్ (ఎలక్ట్రిక్ అండ్ గ్యాస్) మరియు వడ్రంగి

సి. టి ఐ. కర్జన్‌రోడ్, న్యూఢిల్లీ (మహిళలకు మాత్రమే) కట్టర్, టెయిలర్, ఎంబ్రాయిడరీ, అల్లిక వర్కర్.

సి టి ఐ. కలకత్తా: డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్) డ్రాఫ్ట్స్‌మన్ (మెకానికల్) ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, (ఎలక్ట్రిక్ అండ్ గ్యాస్) కంసాలి పని, మెషినిస్టు, మోటార్ మెకానికల్, మోల్డర్, షీట్ మెటల్ వర్కర్, టర్నర్, వడ్రంగి, ప్యాటర్న్‌మేకర్, గ్రైండర్ మరియు మెకానికల్ (ఇన్‌స్ట్రుమెంట్)

సి. టి. ఐ; కాన్పూర్: కట్టర్, టెయిలర్, ఎలక్ట్రీషియన్ ఫిట్టర్, లినేత, లైన్‌మన్ అండ్ వైర్‌మన్, లెదర్‌గుడ్స్, మౌల్డర్, మోటార్ మెకానిక్, మెషినిస్ట్, టర్నర్, వెల్డర్ (ఎలక్ట్రిక్ అండ్ గ్యాస్) మరియు పాదరక్షల తయారీ.

అర్హత:- సంబంధించిన వృత్తిలో గుర్తింపబడిన డిప్లొమా లేక సర్టిఫికెట్ కలిగియుండి మెట్రిక్యులేషన్ ప్యాసయిన అభ్యర్థులు మరియు వృత్తిలో నిపుణులైవుండి ప్రయోగాత్మకమైన అనుభవము కలిగి యున్నవారు దరఖాస్తులు పంపవలెను. ప్రవేశమునకు దరఖాస్తు ఫారము పూరించి సర్టిఫికెట్ల నకలు కాపీలను జతపరచి అట్టివాటిని, ప్రిన్స్‌పాల్ సెంట్రల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్ పూణా అడ్రసుకు అందజేయవలెను మహిళా అభ్యర్థినుల విషయములో ప్రిన్సిపాల్ సెంట్రల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్ (మహిళలకు) కర్జన్‌రోడ్, న్యూఢిల్లీకి పంపవలెను అభ్యర్థులు తాము ఎన్నుకొన్న ఇన్‌స్టిట్యూట్‌లోనే ప్రవేశమునకు ఏర్పాటు చేయబడును. అయినప్పటికి అభ్యర్థులు ఎక్కడ భాషిస్తారో అక్కడి ఇనస్టిట్యూట్‌లో ప్రవేశించుటకు సిద్ధపడి వుండవలెను.

శిక్షణ కాలము: 9 మాసములు.

తరువాత శిక్షణ కోర్సు 1961 అక్టోబర్ 1 తేదీనుండి ప్రారంభించబడును.

ప్రాస్పెక్ట్స్:- విజయము పొందిన అభ్యర్థులు భారత ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ మంత్రిత్వశాఖ వృత్తి శిక్షణ సేవనల్ కౌన్సిల్ చే వృత్తి సర్టిఫికెట్ పొందుదురు.

కోర్సు విజయవంతముగా పూర్తిచేసిన తరువాత అభ్యర్థులు ప్రావీణ్యత వ్యక్తుల శిక్షణకు ప్రతిముఖ్య కేంద్రములో ఏర్పాటు చేయబడుచున్న ఇండస్ట్రియల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో ఇన్‌స్ట్రక్టర్లగా నియమించుటకు అర్హులు.

ప్రాస్పెక్టస్‌లు, దరఖాస్తు ఫారములకు స్టాంపులులేనట్టి స్వంత అడ్రసుగల కవరు 9"×4" సైజుతో ప్రిన్సిపాల్, సెంట్రల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్ పూణా-పూనాకు పంపవలెను. మహిళా అభ్యర్థినుల విషయములో ప్రిన్సిపాల్ సెంట్రల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్ (మహిళకు) కర్జన్‌రోడ్, న్యూఢిల్లీకి పంపవలెను.

ప్రవేశమునకు దరఖాస్తులు పంపుటకు ఆఖరి తేది. 31-8-1961

DA 61/231

నేటి రాత్రి నేటి రాత్రి
అద్భుత సన్నివేశములుగల చిత్రము.
డి. ఎమ్. మూవీస్:

లంబేహాత్
తా॥ మహమూద్, కుమారినాజ్, నాజ్, సైనిఇరాని, జగ్‌దీప్ సేఠ్, మోతి (కుక్క)
లిబర్టీ బషీర్‌బాగ్. ప్రకాష్ మగంటీ హాట్.
ఆటలు: 3-30, 6-30, 9-30.
—డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ ఫిలిమ్స్, సికింద్రాబాద్.

నేటిరాత్రి నేటిరాత్రి
ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు.
ఆదర్శ్ లోక్ సమర్పించు:
రాముదాదా (వయోజనులకు మాత్రమే)
తా॥ షేక్ ముక్తార్, సైమాల, ప్రిన్స్ సలీం, హనీఇరాని, చాంద్‌ఉస్మాని, సవు, నీలోఫర్.
నిర్మాణం, దర్శకత్వం: ఆదర్శ్ సంగీతం: చిత్రగుప్త
అశోక్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం!
బి. ఆర్. ఫిలిమ్స్ వారి:

కన్యాదాన
జమ్ ఖుద్ అజంతా
(పూర్తి ఎయిర్ కండిషన్డు) హైదరాబాద్. సికింద్రాబాద్.



బదరీనాథ్ హనుమాన్ చట్టీలలో శ్రీరామ మహాక్రతువు

శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారిచే ఆసేతుశీతాచలము (యావదార్యావర్త దేశమున) లోక కళ్యాణార్థమై 108 శ్రీరామ మహాక్రతువులు జరుపబడుటకై సంకల్పింపబడినది. ఒక్కొక్క క్రతువు 27 రోజుల చొప్పున 108 క్రతువులకు సుమారు 9 సంవత్సరములు పట్టును. ప్రతి క్రతువునకు కనీసము 5000 మందిచే శ్రీరామ నామము ఒక కోటి వ్రాయింపబడుచుండును. ప్రతి యొక్క క్రతువు అంతమునను శ్రీరామ మహాక్రతువు స్తంభము అను పేరుతో ఒక స్తంభము కట్టించబడి అందు శ్రీరామ కోటిని మరియు శ్రీ జీయర్ స్వామివారు ఆ 27 దినములు పూజించిన శ్రీరామ సీత, హనుమద యాత్రికులు, శ్రీరామ పట్టాభిషేక విగ్రహము సంక్షేప (మూల) రామాయణము చెక్కిన పెద్ద పెద్ద వాలుగు శిలాఫలకములు ఆ శ్రీరామ సీతా చరమ శ్లోకములు గల చిన్న శిలా ఫలకములు వుంచి ప్రతిష్ఠింపబడుచుండును.

ఇప్పటికి ఈ విధముగా అనాసుదా సౌశీల్యము నడిగడ్డ పాలెం, చుండూరు, చీరాల, చావలి, అంగవరం, ఉనికిలి, గుడివాడ, విశాఖపట్టణము, సింహాచలం, బదరీనాథ్ అను ప్రదేశములలో 9 క్రతువులు వైభవంగా జరుపబడినవి. క్రతు 9 స్తంభములు నిర్మింపబడినవి.

ఇప్పుడు 10 వ క్రతువు శ్రీహనుమంతుడు చిరంజీవిగా వేంచేసియున్నట్టియు, శ్రీ విభుననుమహర్షి అద్భుత యోగ మొనరించినట్టియు, హిమాలయ పర్వతములోని హనుమాన్ చట్టి యను ప్రదేశమున జరుపబడుచున్నది. ఇది 18-7-61వ తేదీతో పూర్తి అగును. పిమ్మట 11, 12 18 క్రతువులు నరనారాయణులు అవతరించి అష్టాక్షరిని అనుగ్రహించిన బదరీనాథ తపోభూమిలో జరుపబడును.

బదరీనాథులోను, హనుమాన్ చట్టిలోను కూడ క్రతుస్తంభముల నిర్మాణమునకై ఉత్తర ప్రదేశ్ గవర్నర్ గారగు మాన్యశ్రీ బూర్గుల రామకృష్ణారావుగారిచ్చుటకు విచ్చేసి జూన్ 16, 17 తేదీలలో శిలావిన్యాసోత్సవములు గావించిరి. ఇచ్చట క్రతుస్తంభ నిర్మాణము జరుగుచున్నది.

శ్రీరామకోటిని వ్రాసినట్టి భక్తులందరును మరియు వ్రాయదలచిన భక్తులకు తాము వ్రాసిన రామకోటి వ్రాతలను ఎన్నింటినైనను సరియే యథావకాశముగా దక్షిణతోసహా శ్రీజీయర్ స్వామివారు శ్రీరామ క్రతు కార్యాలయము, బదరీనాథ్, చమోలిజిల్లా యు. పి. అను చిరునామాకు పంపవలసినది. ఈ విధముగా చేరిన వన్నియు ఈ రెండు స్థలములలోనూ నిర్మించు శ్రీరామక్రతు స్తంభములలో ప్రతిష్ఠింపబడును. ఇట్టి పరమపవిత్ర స్థలములలో ప్రతిష్ఠింపబడిన ఈ శ్రీరామకోటియును, కట్టబడిన క్రతుస్తంభములలో కొండమీద దీపమువలె భక్త జనాదరణీయమై భక్తులచే పూజింపబడుచు ప్రకాశించుచుండగలవు. మరియు ఒక్కొక్క క్రతుస్తంభంనకు ప్రతిష్ఠతోసహా సుమారు ఆరువేల రూపాయలు వ్యయమగును.

ఒక స్తంభమునకు ఉనికిలి వాస్తవ్యురాలగు శ్రీమతి గుత్తా వెంకుబాయమ్మగారు 2000లున్ను గుడివాడ వాస్తవ్యులు శ్రీమతి చెలసాని కనకదుర్గమ్మగారు 2000లున్ను శ్రీకాకుళం వాస్తవ్యులగు శ్రీమాకతిరుమలశెట్టి కుమారస్వామిగారు 500 లున్ను బొబ్బిలి వాస్తవ్యురాలగు శ్రీమతి రావూరి సత్యవతీ దేవిగారు 800లున్ను శ్రీ గండే యతి రాజులుగారు (వరంగల్లు) శ్రీ కొల్లరం భక్తురాండ్రున్ను శిఖరములకు సమర్పించిరి.

రెండవ స్తంభమునకు ఇంతవరకు ఎవరును విరాళములు సమర్పించలేదు. ఉత్సాహం అవకాశం గల భక్తులువిరివిగా విరాళములను పైచిరునామాకు పంపించి తమ గోత్రనామములతో ఈస్తంభ ప్రతిష్ఠను గావించవలెను. శ్రీసీతారామ కటాక్ష పాత్రులై శాశ్వత కీర్తిమంతులై ఆనందింతురుగాక. ఇక్కడ ఈక్రతువులైన విష్ణుటహృషీకేశము, హరిద్వారము, మథుర, బృందావనము, ఢిల్లీ, కాశి, గయ, అయోధ్య, నైమిశారణ్యము, జనకపూరు వగైరాస్థలములలో కూడ ఈక్రతువులు జరుపబడి క్రతుస్తంభముల నిర్మాణము జరుపగలరు.

బిహార్‌లో మైకాగనులు

ప్రత్యక్షంపనుల మందగింపు

హజారిబాగ్, ఆగస్టు 4

పేలుడు పదార్థాలు కావలసినంత సకాలంలో ప్రభుత్వంనరఫరాచేయడం లేదని అందువల్ల మైకాగనుల యజమానులు తమ పనులతగ్గించి వేశారని తెలుపబడుచున్నది.

మైకా పరిశ్రమ ప్రతినిధులు బిహార్ పరిశ్రమల ఉప మంత్రి కమలదేవ్ నారాయణ్ నుకలసి తమఇబ్బందులు నివేదించుకున్నారు.

డాక్టర్ బి.సి. రాయ్

న్యూఢిల్లీ, ఆగస్టు 4

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి.సి. రాయ్ జూలై 26 న ప్రాగ్ నగరానికి వెళ్ళారు. విమానాశ్రయంలో ఆయనకు భారత రాయబారి, విదేశాంగ మంత్రి, విదేశ వాణిజ్యమంత్రి యితర ఉన్నతాధికారులూ స్వాగతం ఇచ్చారు. ఆతర్వాత డాక్టర్ రాయ్ ఉప ప్రధాన మంత్రిని విదేశాంగ మంత్రిని కలుసుకున్నారు. ఆగస్టు 1వ తేదీన డాక్టర్ రాయ్ వార్సాకు బయలుదేరారు.

భాకా ప్రాజెక్టుకు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

భాకా-నంగల్ ప్రాజెక్టుపై ఖర్చు భరించేందుకై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వానికి 1961-62 వ సంవత్సరంలో రూ. 1,50,00,000ల అప్పు మంజూరు చేయబడింది.

ఇందునిమిత్తమై పంజాబ్ రాష్ట్రప్రభుత్వానికి ప్రస్తుతపు అప్పు కలుపుకొని ఇంతవరకు మొత్తంరు. 1,93,67,61,875 లవరకు అప్పు మంజూరుచేయడం జరిగింది.

ట్యూనీషియా-కైరో మధ్య దౌత్యసంబంధాలు

ట్యూనిస్, ఆగస్టు 4

ట్యూనీషియా ఐక్యఅరబ్ రిపబ్లికులు దౌత్యసంబంధాల నెలకొల్పుటకు నిర్ణయించుకున్నాయి. ఈ రెండు దేశాల మధ్య సంబంధాల దృఢపరచుకునే ఉద్దేశ్యముతో దౌత్యసంబంధాల పర్పరచుకొనడానికి నిర్ణయించుకొనయినదని తెలుపబడినది.

యూరోపు ఉమ్మడి మార్కెట్

బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయానికి సమర్థన

లండన్, ఆగస్టు 4

యూరోపు ఉమ్మడిమార్కెట్‌లో చేరేందుకై సంప్రదింపులు జరుపుటకు బ్రిటన్ తీసుకున్న నిర్ణయాన్ని కామన్స్ సభ గత రాత్రి అత్యధిక మెజారిటీతో బలపరచినది. ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా 313 ఓట్లు రాగా వ్యతిరేకించినవారు 5 మాత్రమే.

స్వతంత్రపార్టీ ప్రచారానికై మైక్రోఫోన్‌ల ఉపయోగం

నిషేధింపబడలేదని శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాదు, ఆగస్టు 4

స్వతంత్రపార్టీ ప్రచారానికి సభలు జరుపుకోవడానికి మైక్రోఫోన్‌లవాడుకొనఅనుమతివ్వకూడదని ప్రభుత్వం జిల్లాలోని పోలీసు సూపరింటెండెంట్లకు ఎట్టిఆదేశం ఇవ్వబడ లేదని నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెలిపారు. స్వతంత్రపార్టీ ఉపనాయకుడు పి.రాజగోపాలనాయుడు వేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి మైక్రోఫోన్‌ల వినియోగానికి ఏరాజకీయపార్టీ అయినా ముందు అధికారుల అనుమతి పొందాలని తెలంగాణాలో ఉత్తర్వులు కలవని సూచించారు.

తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలో స్వతంత్రపార్టీ మైక్రోఫోన్‌ల ఉపయోగానికి అధికారుల అనుమతి కోరగా వారు ఇవ్వలేదని శ్రీ రాజగోపాలనాయుడు సూచించగా అట్టి కేసులేమైనా ఉన్న తమ దృష్టికి తెచ్చినచో విచారించ గలమన్నారు ముఖ్యమంత్రి.

అహోరాత్రాఖండశబ్ద బ్రహ్మోపాసనాక్రతువు

పాతశివాలయంలో నిర్వహణ

విజయవాడ, ఆగస్టు 4

విజయవాడ బ్రాహ్మణ యాజ్ఞిక సంఘ యాజమాన్యమున శ్రీ క్షీరరాంబా మల్లేశ్వరస్వామివారి ఆలయములో (పాతశివాలయము) గత నెల 29, 30 తేదీలలో రాబోవు అష్టగ్రహ కూటమువలన గలుగనున్న దేశారిష్ట శాంతికొరకున్నూ, లోక కల్యాణము కొరకున్నూ, భారత ఉపాధ్యక్షులు డా॥ రాధాకృష్ణన్ గారి విజ్ఞప్తి ననుసరించి భారతాధ్యక్షులు డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ గారి ఆరోగ్యాభివృద్ధి కొరకున్నూ, వేదవేదాంగవేత్తలైన శతావధాన ఋత్విక్కులతో, సమస్త వేద పారభూతమయిన శతరుద్రియాత్మకమైన అహోరాత్రాఖండ శబ్దబ్రహ్మోపాసనా మహాయజ్ఞమున్నూ, తదంగములుగా చతుర్వేద పారాయణలున్నూ, వివిధ దేవతా ప్రీతికై శివపంచాక్షరి, నారాయణాష్టాక్షరి, బాల మహామృత్యుంజయాది అనుష్ఠానములున్నూ, మహావిద్య, మన్యుసూక్త విష్ణు, లలిత, సహస్రనామాది పారాయణలున్నూ, శ్రీచక్రమునకు దేవీ ప్రీతికై నవావరణార్చన యున్నూ, మహాన్యాసపూర్వక పదాదశరుద్రాభిషేకములున్నూ, సహస్రలింగార్చన యున్నూ, హోమములున్నూ, పరమేశ్వర ప్రీతిగా జరిగినసందర్భములో గత నెల 30 వ తేదీ సాయంకాలము శ్రీ క్షీరమరాంబా మల్లేశ్వరస్వామి ఆలయములో విజయవాడ సంపాదకులు శ్రీ మల్లెల శ్రీరామమూర్తి అధ్యక్షతను మహాసభ జరిగినది. సభకు వేదశాస్త్ర పండితులు, కర్మిష్ఠులు, వర్తకులు, పురప్రముఖులువిచ్చేసినారు. శ్రీ గార్లపాటి రాజేశ్వరావధానులు వేదపఠనము శ్రీహరిహనుమచ్ఛాస్త్రి దైవప్రార్థన చేశారు. సంఘాధ్యక్షులు బ్రహ్మశ్రీ నిమ్మగడ్డ సీతారామయ్య స్వాగత వచనములు చెప్పిరి. మహాసభాధ్యక్షులు శ్రీ మల్లెల శ్రీరామమూర్తి బ్రాహ్మణుల కర్తవ్యము, యాజ్ఞికుల బాధ్యత, కర్మలఆవశ్యకత వైదికమతప్రశస్తి, వ్యాప్తి, స్వతంత్ర భారతదేశ ప్రశస్తి, స్వతంత్ర భారతదేశములో కళల అభివృద్ధిని గురించి సంఘావశ్యకతలను గురించి ఉపన్యసించి యాజ్ఞిక సంఘమువారు నిర్వహించిన మహాయజ్ఞమును ప్రశంసించి భారతాధ్యక్షులు డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ గారి ఆరోగ్యమును విశ్వశాంతిని ప్రసాదించుమని, భగవంతుని ప్రార్థించిరి. శ్రీయుతులు అంబటిపూడి కొండయ్యశాస్త్రి హరిహనుమచ్ఛాస్త్రి, చిలుకూరు శ్రీరామశాస్త్రి, డి. వి. కృష్ణయ్య, ధూళిపాళ అయోధ్య రామయజ్వి, లింగంభొట్ల రామకృష్ణశాస్త్రి. ప్రభృతులు సంఘావశ్యకత, కర్మలు వేదప్రశస్తి సంఘమునకు పురోహితులకు వుండవలసిన సంబంధబాంధవ్యములనుగురించి అష్టగ్రహ కూటమి శతరుద్రియ శబ్ద బ్రహ్మోపాసన మున్నగువిషయముల పైవుపన్యసించిరి. కార్యదర్శి శ్రీ తొగరాటి పార్వతీశం కార్యదర్శి నివేదికచదివిరి. సంఘాధ్యక్షులు నిమ్మగడ్డ సీతారామయ్య యాజ్ఞికులందరు సంఘములో చేరి సంఘమును బలపరచ వలసినదిగా కోరినారు. మహాసభాధ్యక్షులు శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు యాజ్ఞికులు బాధ్యతతో వ్యవహరించి గౌరవము పొందవలెనని శాస్త్రజ్ఞులు, జ్యోతిష్కులు యిందు చేరవలెనని సంస్కృత భాషను పెంపొందించుకొని సంఘమును బలపరచుకొనవలెననని చెప్పిరి. శ్రీయనమండ్ర చినకృష్ణయ్య గారి వందనసమర్పణ వేదపఠనముతో సభ జయప్రదముగా ముగిసినది.

యజ్ఞాంతమందు ఆస్తికుల ద్రవ్య సహాయముతో బ్రాహ్మణసమారాధన బీదలకుఅన్నదానమున్ను జరుపబడినవి.

శ్రీ అశోక్ మెహతా

అమృత్‌సర్, ఆగస్టు 4

ఈ నెల 14వ తేదీన ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు అశోక్ మెహతా మాస్టర్ తారాసింగ్‌ను కలువగలడు. 16వ తేదీన తారాసింగ్ పంజాబీ సూబా కోర్కెపై నిరశనదీక్ష బూనవున్న సంగతి పత్రికాపాఠకులకు విదితమే.

పర్వతభాగంకూలి నలుగురి మృతి

ఆల్మోరా, ఆగస్టు 4

గత ఆదివారము రాత్రి పిథోర్‌ఘర్‌పై పర్వతభాగంకూలి పడటము వల్ల ఇద్దరు స్త్రీలతోసహా నలుగురు గ్రామస్థులు మరణించారు. దాదాపు 24 మందికి గాయాలు తగిలాయి.

...—

అఖిలభారత సాంకేతిక శిక్షణా వారం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

సెప్టెంబర్ 17నుండి 23 వరకు దేశవ్యాప్తంగా జాతీయ సాంకేతికశిక్షణా వారం జరుపబడగలదు. సాంకేతిక శిక్షణా కార్యక్రమాలపట్ల ప్రజల ఆసక్తిని అధికం చేయడానికై ఈ వారోత్సవం చేపట్టబడింది.

ఉస్మానియా వైద్యకళాశాల అధ్యాపకుడు

డా॥ ఎ.బి. నారాయణరావు

లండన్, ఆగస్టు 4

ఉస్మానియా వైద్య కళాశాల అధ్యాపకుడు, హైద్రాబాదులోని నరోజనీదేవి ఆస్పత్రిలో చెవి, ముక్కు, గొంతు వ్యాధుల నిపుణుడు డాక్టర్ ఎ.బి. నారాయణరావు బ్రిటన్‌లో అరువారాలు గడిపారు. ఇక ఇప్పుడు పారిస్‌కు వెళ్ళి చెవి, ముక్కు, గొంతు వ్యాధుల నిపుణుల అంతర్జాతీయ సభలో ప్రసంగించుతారు.

చెవి, ముక్కు, గొంతు వ్యాధుల ఆధునిక చికిత్సా విధానములను గురించి యునైటెడ్ కింగ్డమ్‌లో నిపుణులతో సమాలోచనలు జరిపారు. లండన్‌లోని లెరినాలజీ, ఆటోలజీ ఇన్‌స్టిట్యూట్‌లో శ్రీ నారాయణరావు 1954 వరకూ విద్యాభ్యాసం చేశారు. అప్పటి స్నేహితులను ఈ పర్యటనలో కలుసుకున్నారు.

కల్వకుర్తి పంచాయత్ సమితి

హైద్రాబాద్, ఆగస్టు 4

కల్వకుర్తి పంచాయత్ సమితికి కోఆప్టు చేసుకోబడిన సభ్యుడు డి. గోపాల్ రెడ్డి పంచాయత్ సమితి అధ్యక్షులిగా ఎన్నికయినాడు. మహబూబ్ నగర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఈఎన్నికలు జరిగినవి. శ్రీ రెడ్డికి తన ప్రత్యర్థి బి.ముత్యాలు కన్నా 18ఓట్లు అధికంగా వచ్చాయి.

పి.డబ్ల్యు.డి. ఉద్యోగుల సమ్మె

జబల్‌పూర్, ఆగస్టు 4

జబల్‌పూర్ డివిజన్‌లోని పబ్లిక్ వర్క్స్ శాఖలో పనిచేసే దాదాపు 40 మంది ఉద్యోగులు తమఉద్యోగాల పర్మెనెంట్ చేయాలని కోరుతూ సమ్మెకు పూనుకున్నారు.

వరంగల్ జిల్లా సెంట్రల్ లైబ్రరీ

వచ్చేయేడు 2 లక్షలతో భవనాల నిర్మాణం

వరంగల్, ఆగస్టు 4

వరంగల్ జిల్లా సెంట్రల్ లైబ్రరికి 2 లక్షల ఖర్చుతో భవనాల నిర్మాణము 1962-63 లో చేపట్టబడుతుంది.

శ్రీ ఇ. మధుసూదన్ రావు ఎం. పి.కి రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీల డైరెక్టర్ శ్రీ రాఘవరెడ్డి వ్రాసిన ఒకలేఖలో యీ అంశము వెల్లడి చేయబడింది. వరంగల్ జిల్లా సెంట్రల్ లైబ్రరీ భవనాల నిర్మాణానికి 2 లక్షలు మంజూరు చేయాలని శ్రీ మధుసూదనరావు లైబ్రరీల డైరెక్టరును, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు విద్యామంత్రిని కోరిఉన్నారు. భవనాల నిమిత్తము స్థలాన్ని విరాళముగా ఇవ్వాలని జిల్లా సెంట్రల్ లైబ్రరీ అధికారులు వరంగల్ మున్సిపాల్టీని అభ్యర్థించారు కూడా.

ఈ లైబ్రరికి రోజూ సగటున 250 మంది వస్తుంటారు.

తెలుగులో టెలిఫోన్ డైరెక్టరీలు ప్రచురించాలి

పోస్టుమాస్టర్ జనరల్‌కు గుంటూరు వాణిజ్యమండలివినతి

(మా విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 4

ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ మర్కస్ డిలిమ, భారతవాణిజ్య మండలి కార్యాలయంలో వారిచ్చిన వినతి పత్రానికి సమాధానమిస్తూ, ఆగస్టు మొదటివారంనుంచి గుంటూరులో వెనుకటివలె ఒక సారి గాక ఉదయం 8 గంటలకు గూడా ఉత్తరాలబట్వాడా జరుగ గలదని, కలెక్టరేటు పోస్టాఫీసును గూడ డెలివరీ ఆఫీసుగా చేయాలనే తలంపు గలదనీ, ఆపనిగూడా కొద్దివారాలలోనేపూర్తి కాగలదనీ అన్నారు.

శ్రీ మద్ది సుదర్శనం సభాధ్యక్షత వహించారు. పోస్టుమాస్టరు జనరలు గారికి స్వాగతవచనాలను వారు పలికారు. ఆనంతరం భారత వాణిజ్య మండలివారు ఈక్రింది వివరాలుగల ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

"ప్రస్తుతమున్న టెలిఫోన్ డైరెక్టరీ, 1959, ఏప్రిల్ నాటిది కావటం వలన దానిలో కొత్తగాజేరిన చందాదారుల పేర్లు, అడపతడపా వస్తున్నమార్పులు అందులో లేవనీ, కాని పూర్తివివరాలు గల అత్యాధునికమైన డైరెక్టరీని అందజేయాలని కోరబడింది. ఇది కష్టమయితే మూడు నెలలకో సారి, కొత్తగాజేరినవారి జాబితాలను అందచేయవచ్చు.

అంతేగాక, ఇంగ్లీషు రాని వారి ఉపయోగార్థం, తెలుగులో గూడా డైరెక్టరీలు వెలువడ వలసిన అవసరం ఎంతైనాగలదు.

ప్రస్తుతం బ్రహ్మాండంగా అన్ని రంగాలలోను పెరిగిపోతున్న గుంటూరులో ఆటోమేటిక్ డయలింగ్ పద్ధతి గల టెలిఫోను విధానాన్ని ప్రవేశపెట్టాలి.

పలుసార్లు టెలిఫోనులు పనిచేయటంలేదు గనుక దానికి కారణాలేమిటో తెలుసుకొని, భూగర్భంలోని కేబుల్ మార్గాన్ని సరిచేస్తుండాలి."

కొత్తగా అమలునకు రానున్న టెలిఫోన్ పద్ధతివల్ల నెలకు రు. 50/-కట్టే ఫోన్‌గల చందాదారునికి రోజుకు 2 సార్లయినా ఉచితంగా టెలిఫోన్ చేసుకొనే అవకాశంలేకపోవటం న్యాయంగాదనీ, ఈపద్ధతివల్ల కొత్తగాఫోన్ పెట్టించుకోవాలనుకొనేవారి సంఖ్య తగ్గిపోతుందనీ కాన ఈవిషయంగూడ ఆలోచించాలనీ ఆ వినతి పత్రములో కోరబడింది.

హైదరాబాదులో కొత్తగా ఏర్పాటయిన పోస్టల్ సలహాసంఘములో భారత వాణిజ్య మండలివారికి ప్రాతినిధ్య మివ్వించాలని కోరబడింది.

ఇంకను అనేక అంశాలను వినతి పత్రంలో తెలియచేయటం జరిగింది. వీనికి సమాధానము చెబుతూ, కొత్తగా ప్రవేశపెట్టబడనున్న టెలిఫోను రేట్లకు సంబంధించిన విధానము, భారతదేశం మొత్తానికి సంబంధించినట్టిదిగాన, దానిని మన మేమీ చేయలేమనీ, అయినా, అదనముగా ఉచితపుకాల్సు కావాలంటే, ఆచందాదారుడు ఇంకా ఎక్కువచందా ఫోను క్రింద కట్టవలసిఉంటుందని సంగతి విస్మరించరాదనీ పోస్టు మాస్టర్ జనరల్ అన్నారు.

పోస్టలువారికి సంబంధించిన సలహా సంఘాలలో వర్తక సంఘాలకు ప్రాతినిధ్య మివ్వటం ఎంతైనా అవసరమనీ, హైద్రాబాదులోని సంఘ ప్రాతినిధ్యం గూర్చి తాము పరిశీలిస్తామనీ, ఫోనోగ్రాము సర్వీసును వర్తకులు విరివిగా ప్రచారంలోకి తీసికొని రావాలనీ, పబ్లిక్‌కాల్ ఆఫీసులను ఎంతో లాభకరముగా ఉంచేతప్పటబోవటం లేదనీ అన్నారు.

శివారాలలోవుగానే, అన్ని మార్పులు, అన్ని కూర్పులుగల సరికొత్త అత్యాధునికమైన టెలిఫోన్ డైరెక్టరీ, చందాదారులకు రాగలదనీ, ఇప్పటికే చాలా ఆలస్యమయిందన్న విషయాన్ని తామంగీకరిస్తున్నామనీ తెలుగులోగూడా టెలిఫోన్ డైరెక్టర్ వెలువడనున్నదనీ పోస్టు మాస్టర్ జనరల్ తెలియజేశారు.

శ్రీ పువ్వాడ మృత్యుంజయరావు వందన సమర్పణతో సభముగిసింది.

అంతకు పూర్వం అల్పాహార విందు జరిగింది.

అనంతరం జనరల్ పోస్టాఫీసులో టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు వారి ద్వితీయ వార్షికోత్సవ సభలో పి. ఎం. జి. గారు ఉపన్యసించారు.

ప్రముఖ కాంగ్రెసువాది, సంఘసేవకులు అయిన శ్రీ ఎం. రామయ్య, అసెంబ్లీ ఎన్నికలకు నరసరావు పేట నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నారని తెలుస్తున్నది.

వీరిది జగ్గాపురంగ్రామం. ఈగ్రామంలోని హయ్యర్ సెకండరీ స్కూలునకు వీరు రు. 80,000 విరాళమిచ్చిన మహనీయులు. ఈ విద్యా సంస్థకు కరెస్పాండెంటుగాగూడా పనిచేస్తున్నారు.

జగ్గాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటానికి వీరు కృషి చేస్తున్నారు.

కర్నూలు పట్టణ ఎన్.జి.ఓ. ల సమస్యలు

వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి రాష్ట్ర అధ్యక్షుని విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 4

కర్నూలు నగరములో పని చేయు "నాన్ గజిటెడ్" ప్రభుత్వోద్యోగస్థుల పరిస్థితులను గూర్చి రాష్ట్ర ఎన్ జి.ఓ.ల సంఘ అధ్యక్షులు గతనెల 29 సాయంత్రము 6 గంటలకు యన్. జి. ఓ. హోమ్‌వద్ద జరిగిన సభలో ప్రసంగిస్తూ కర్నూలు పట్టణములో పని చేయుచున్న ప్రభుత్వోద్యోగస్థులకు ఇయ్యవలసిన "కాంపెన్సేటరీ అలవెన్సు" ప్రభుత్వ సాధారణ కార్యనిర్వాహణవిలంబన వలన నేటివరకు ఇయ్యబడకుండుట శోచనీయమన్నారు. 1961 మార్చి జనాభా ఒక లక్షకు మించినట్లు దాదాపు 5 నెలలకు క్రితమే రూఢియైనను నేటి వరకు "కాంపెన్సేటరీ అలవెన్సు" ఇచ్చునంతటి స్వల్పవిషయమున గూడ ప్రభుత్వము ఉత్తరువులు జారీ చేయకపోవటం దురదృష్టమని పేర్కొంటూ మరియు నిబ్బంది జీతములలో ఎంత వ్యత్యాసమున్నను కనీసము వంద రూపాయలు జీతము పుచ్చుకొను ఉద్యోగికి సంవత్సరపు "ఇంక్రిమెంటు" ప్రస్తుతము "సెక్రటరియేట్ యు. డి. సి" లకు ఇచ్చు విధమున కనీసము 10 రు.లు గ్రేడు ఇంక్రిమెంటు ఇయ్యవలయునని ఆయన సూచించారు. ప్రభుత్వము నూతనస్కేలులు అమలు పరుచుటలో 6 1/2కోట్ల రూపాయలు ఆదనముగా ఖర్చుచేయుటకు ఒప్పుకొన్నను నేటివరకు 1.9 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టిరనియు, ఉద్యోగస్థులు కోరెడి కరవుబత్తెములు, నగరము బత్తెము, ఇంటి అద్దె మొదలగునవి మంజూరు చేసినను ప్రభుత్వమునకగు ఖర్చు 3 1/2 కోట్ల రూపాయలు మాత్రమే కాన అది ప్రభుత్వము యొక్క అందుబాటులో యున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే జిల్లా "స్టాఫు కాన్సిల్సు" అవి ఉద్యోగస్థుల స్థానిక సమస్యలను సులభముగా పరిష్కరించుటకు అవకాశము గల్గించెదరని, యన్.జి.ఓ.ల కోరికలను ఆగస్టు 15వ తేదీకి ముందుగనే మంజూరు చేయుదురని ఆశిస్తున్నామని శ్రీరాములు చెప్పారు. సభకు జిల్లా ఎన్.జి.ఓ. ల సంఘ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ డి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. కుంభవృష్టిగా వర్షముకురియుచున్నను యన్.జి.ఓ.లు అధిక సంఖ్యాకులుగా సభకు హాజరైరి. శ్రీ విశ్వనాథము వందన సమర్పణతో సభ ముగిసినది.

నిజామాబాద్ జిల్లానుండి కాంగ్రెసు అభ్యర్థులు

స్థానికేతరుల్ని ఎంపిక చేయవలదని ప్రదేశ్ అధ్యక్షునికి అభ్యర్థన

(మా. వి.)

నిజామాబాదు, ఆగస్టు 4

నిజామాబాద్ జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు, పంచాయత్ సమితి సభ్యులు, మండల కాంగ్రెస్ సభ్యులు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులు మొదలయినవారు దాదాపు 50 మంది ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వల్భరాజును కలిసి ఒక మెమోరాండం సమర్పించారు. వచ్చే జనరల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులుగా జిల్లాలోని కాంగ్రెసు కార్యకర్తలనే ఎంపిక చేయాల్సిందని ఈ మెమోరాండంలో వారుకోరారని తెలుస్తున్నది.

గత రెండు జనరల్ ఎన్నికలలో ఈ జిల్లాకు చెందని కాంగ్రెసు కార్యకర్తలకే టికెట్లు ఇచ్చారనీ, ఇటువంటి స్థితి ఏర్పడకుండా చూడవలయుననీ వీరు పి.సి.సి. అధ్యక్షునిఅభ్యర్థించారు.

వరద రాష్ట్రాలకు సహాయం

ప్రధాని జాతీయ సహాయనిధి నుండి

న్యూఢిల్లీ, ఆగస్టు 4

వందలకుగురైన మహారాష్ట్ర, కేరళ, ఒరిస్సా, మద్రాసు, అస్సాం, మైసూరు రాష్ట్రాలలోని బాధితుల సహాయార్థం, రాష్ట్రానికి 25,000 రూపాయల చొప్పున మొత్తం 1,50,000 రూపాయలను ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధినుంచి ప్రధాన మంత్రి పంపారు. కొలది రోజుల క్రిందట ఆ రాష్ట్రాలకు 2,50,000 రూపాయలు పంపడం జరిగింది. శ్రీ జి. డి. బిర్లా లోగడ యిచ్చిన 51,000 రూపాయల విరాళంగాక మరో 50,000 రూపాయల విరాళాన్ని ప్రకటించారు.

బొంబాయి, ఆగస్టు 4

ఇక్కడ ఒక వివాహ సందర్భంలో పెట్టబడిన తీపిపదార్థాల తినడము వల్ల 62 మంది- ఇందు 13 స్త్రీలు 26 గురు పిల్లలు కలరు.- జబ్బు పడ్డారు.

రాష్ట్రపతి దేహ స్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 4

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదుకు చికిత్స చేస్తున్న డాక్టర్లు ఆయనకిస్తున్న ఆహారంలో మార్పు తెచ్చి యిప్పుడు ప్రతి రెండు గంటల కొకసారి ఆహార మిస్తున్నారు. ఆయనకు కేవలం చప్పిడి భోజనం పెట్టుతున్నారు.

రాష్ట్రపతి దేహస్థితి మెరుగైందనీ ఆయన మనుమలతో మునిమనుమలతో ముచ్చట్లాడుతూ, అప్పుడప్పుడు తన గదిలో పచార్లు చేస్తూ గడుపుతున్నారనీ తెలుస్తున్నది. రెండు వారాలుగా వార్తాపత్రికలు చదవడం మానివేసిన డా॥ ప్రసాద్ తన ఉద్యోగుల రప్పించి పత్రికాంశాలు చదివించుకొని వింటున్నారు.

నేడు ప్రధాని శ్రీ నెహ్రూ ఆయనను కలిసి పరామర్శించారు.

భద్రతా మండలి వైఖరికి ట్యునీషియా అసంతృప్తి

రావల్పిండి, ఆగస్టు 4

ట్యునీషియా అధ్యక్షుడు హాబీబ్ బోర్గిబానుండి ప్రత్యేక ప్రతినిధిగా వచ్చిన హాబీబ్ పాత్తి నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ సమితి ఛార్టరుకు విరుద్ధంగా బిజెర్టాపై ఫ్రాన్స్ దురాక్రమణ జరిపినప్పటికి భద్రతా మండలి దాన్ని దురాక్రమణగా పేర్కొనలేక పోయినందుకు విచారం వ్యక్తపరిచాడు. బిజెర్టా సమస్యపై అమెరికా, బ్రిటన్‌ల వైఖరికి కూడా ట్యునీషియా తృప్తిపడలేదని ఆతడన్నాడు.

యుద్ధమే తప్పనిసరైతే ట్యునీషియా ఏ దేశంనుండైనా సరే సైనిక సహాయాన్ని స్వీకరిస్తుందన్నాడు.

నేడు హాబీబ్ పాత్తి ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్‌తో 45 నిమిషాలు చర్చించారు.

ప్రాంతీయ సైన్య సభ్యులకు శిక్షణ

అసఫ్‌నగర్‌లో వచ్చే నెల 1 నుంచి శిబిరం

హైదరాబాదు, ఆగస్టు 4

హైదరాబాదు (ఆంధ్రప్రదేశ్)లో అసఫ్‌నగర్ లోని 117 వ పదాతిదళ శాఖ (ప్రాంతీయసైన్యం) దళవాయి ఒక పత్రికా ప్రకటనలో యిలా తెలియజేస్తున్నారు.

ప్రాంతీయ సైనికశాఖలో జేరిన కొందరి చిరునామాలు మారిన కారణంగా, వారికి పిలుపు నోటీసులు అందలేదనీ, అందువల్ల అవి తిరిగి వచ్చాయనీ తెలుస్తోంది.

హైదరాబాదులో అసఫ్‌నగర్‌లో వారికి శిక్షణ 1961 సెప్టెంబరు 1 వ తేదీన ప్రారంభమవుతుంది. అందువల్ల యీ శాఖలో